నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
మంగళవారం | 05 నవంబర్ 2024 | www.navatelangana.com

యాదవుల సాంస్కృతిక సమ్మేళనం సదర్ ఉత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట : యాదవుల సాంస్కృతిక సమ్మేళనం సదర్ ఉత్సవమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, సినీ హీరో శివారెడ్డిలు అన్నారు. సోమవారం సిద్దిపేటలో 43వ వార్డు కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమా ఏల్లం యాదవ్, నాయకులు సందీపు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి పండుగ తర్వాత సదర్ ఉత్సవంను గతంలో జంట నగరాల్లో ఘనంగా నిర్వహించుకునే వారని, నేడు గ్రామాల్లో నిర్వహిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పండుగగా గుర్తించి, అధికారికంగా జరపడం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వం గుర్తించక పోవడం భాదకరం అన్నారు. శ్రీలంక, బంగ్లాదేశ్ మాదిరిగా కాకుండా సీఎం ఒక ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. సందీప్ యాదవ్ ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం ఘనంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ, శ్రీనివాసరెడ్డి, యాదగిరి, రవి, అత్తు, ఖలీముద్దీన్, లక్ష్మి, ఆనంద్, రియాజ్, గోపి కృష్ణ, ఏసిపి మధు, పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని నాగ్ సన్ పల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి దాసరి హరి చందన, జాయింట్ కలెక్టర్ మెంచు నాగేష్‌తో కలిసి సోమవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్మాలని దళారులకు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహిపాల్ రెడ్డి తహశీల్దార్ ఆంజనేయులు, ఆర్ ఐ శ్రీహరి, బిక్షపతి నాయక్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

రోడ్డు మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలి

సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా



నవతెలంగాణ-చేర్యాల

మండలంలోని శభాష్ గూడెం నుంచి జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం సాల్వాపూర్ గ్రామం వరకు కంకర నేర్పి గత 4 నెలల నుంచి రోడ్డు నిర్మాణ పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే నిర్మాణ పనులను పూర్తి చేయాలని సీపీఐ(ఎం)చేర్యాల మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీపీఐ(ఎం) శభాష్ గూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా నిర్వహించారు. అనంతరం కనకయ్య మాట్లాడుతూ.. ఈ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మతులను పూర్తి చేసి ప్రయాణికులకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో శభాష్ గూడెం, సాల్వాపూర్ గ్రామాల ప్రజలను ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి దండ్ల రమేష్, దాసరి కనకయ్య, గంధాల బాలు,బొడ్డు ప్రకాశం, బండ కింది సంపత్, ధన్న కొమురయ్య ,నాగపురి కిరణ్, గొలుసుల సురేష్, బొడ్డు నగేష్, పుల్లంపల్లి మహేష్, మేరమైన రాజు, బోదాసు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బడంపేట్ శ్రీ రాచన్న స్వామి ఆలయాన్ని సందర్శించిన డీఎస్పీ



నవతెలంగాణ-కోహీర్

మండల పరిధిలోని బడంపేట్ శ్రీ రాచన్న స్వామి ఆలయాన్ని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి సిఐ శివ లింగంతో కలిసి సోమవారం సందర్శించారు. కార్తీక మాసం ఉత్సవాల్లో స్వామివారికి ప్రాత కాల రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకుమార్చన నిర్వహించి ఆలయ ప్రాంగణంలో నంది వద్ద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శివ రుద్రప్ప, దయానంద్ పటేల్ ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

యువతిపై కత్తితో దాడి చేసిన ప్రేమోన్మాది

నవతెలంగాణ-మెదక్

తనను ప్రేమించాలంటూ యువకుడు పరీక్ష రాసేందుకు వచ్చిన యువతిపై కత్తితో దాడి చేసిన సంఘటన సోమవారం మెదక్ పట్టణంలో చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరుకు చెందిన చేతన్ అనే యువకుడు ఓపెన్ ప్రేక్షకులు రాసేందుకు వచ్చిన యువతిపై కత్తితో దాడి చేయబోయాడు. వెంటనే ఆ యువతి అడ్డుకోనడంతో చేతికి తీవ్ర గాయమైంది. స్థానికులు వెంటనే ఆ యువతిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పోలీసులు చేరుకొని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. కాగా నిందితుడు చేతన్ పరాయిల్లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు .

ట్రాక్టర్ల యాజమానులు అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ క్రిష్టారెడ్డి హెచ్చరిక



నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్,గన్నేరువరం మండలాల్లోని పలు గ్రామాల్లో పదుల సంఖ్యలో ట్రాక్టర్ల బ్యాటరీలు అపహరణకు గురయ్యాయని మండలంలోని అయా గ్రామాల ట్రాక్టర్ల యాజమానులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ క్రిష్టారెడ్డి సోమవారం హెచ్చరించారు. గ్రామాల్లో రాత్రి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే డయల్ 100కు సమాచారం అందించాలని ఎస్ఐ క్రిష్టారెడ్డి ప్రజలకు సూచించారు.

చందాపూర్ ఉపాధ్యాయునికి జాతీయ అవార్డు



నవతెలంగాణ-తొగుట

మండంలోని చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు దూడం నగేష్‌కు 2024 జాతీయ రాధాకృష్ణ ఉపాధ్యాయ అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని గ్రాండ్ కాంటినెంటల్ హెూటల్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి ఈ కార్యక్రమానికి 22 మంది ఉపాధ్యాయులు ఎంపిక కాగా.. అందులో తనకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సంద్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ సర్పంచుల అరెస్ట్ అప్రజాస్వామికం



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి మాజీ సర్పంచులకు ఇచ్చిన మాటను మర్చిపోయి గతంలో వారు చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లును ఇవ్వకుండా జాప్యం చేయడమే కాకుండా.. అడుగుదామని వస్తే అరెస్టులు చేయించడం సరికాదని బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తుమ్మల బాల్ రాజు, కాలేరు శ్రీనివాస్, బాల్ నర్సిములు, రాములు మండిపడ్డారు. సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సర్పంచుల కాలంలో లక్షల రూపాయలు అప్పులు తీసుకొచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే ఇంతవరకు కూడా పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడం సరికాదన్నారు. మిత్తికి మిత్తి కట్టాల్సిన పరిస్థితి సర్పంచులకు దాపరించిందని ఆవేదన వ్యక్తం చేవారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి గోడు విన్నవించుకుందామంటే పోలీసులతో ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం సరైనది కాదని అన్నారు. పెండింగ్లో ఉన్న డబ్బులను వెంటనే విడుదల చేయాలని లేకుంటే ప్రభుత్వానికి మనుగడ ఉండదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



నవతెలంగాణ-చేర్యాల

మండలంలోని శభాష్‌గూడెం గ్రామానికి చెందిన సుంకోజు రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసి.. గ్రామ సీపీఐ(ఎం)నాయకులు, కార్యకర్తలు సోమవారం మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)చేర్యాల మండల కమిటీ సభ్యులు నాగపురి కనకయ్య,పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి దండం రమేష్,దాసరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

షిఫ్టింగ్ పద్ధతుల్లో మాకొద్దు కళాశాల చదువులు

మంత్రి దామోదర రాజనర్సింహతో మొరపెట్టుకున్న కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-కౌడిపల్లి

షిఫ్టింగ్ పద్ధతుల్లో కళాశాల చదువులు మాకొద్దు అంటూ కౌడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. నర్సాపూర్ నుంచి మెదక్ వైపు వెళ్తున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కాన్వాయ్ కౌడిపల్లికి వచ్చేసరికి వందలాది మంది విద్యార్థులు నేషనల్ హైవే పైకి వచ్చి మంత్రికి వినబడేలా నినాదాలు చేశారు. దీంతో కాన్వాయ్‌ని ఆపి కారు దిగి మంత్రి విద్యార్థుల వద్దకే వెళ్లారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌడిపల్లికి డిగ్రీ కళాశాల మంజూరైన విషయం మంచిదే సార్... కాగా మా జూనియర్ కళాశాలలోనే ప్రస్తుతానికి 343 మంది విద్యార్థులు ఇప్పటికే తరగతి గదుల కొరతతో ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నాం. మళ్లీ డిగ్రీ కళాశాలను సైతం మా కళాశాలలో నడిపిస్తారంటా... డిగ్రీ కళాశాల నడిపిస్తే షిఫ్టింగ్



పద్ధతుల్లో నడిపించాల్సి వస్తుంది. షిఫ్టింగ్ పద్ధతుల్లో కళాశాలలు నిర్వహిస్తే అటు డిగ్రీ ఏమో కానీ ఇటు మా చదువులకు మాత్రం ఆటంకం జరుగుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కావున దయచేసి డిగ్రీ కళాశాలను వేరొక చోటకు మార్చాలంటూ మంత్రికి విద్యార్థులు మొరపెట్టుకుని వినతిపత్రాన్ని అందజేశారు. డిగ్రీ కళాశాల నిర్వహించేందుకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి బిల్డింగ్ ఉచితంగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ మమ్మల్ని ఇబ్బందికి గురి చేయడమేంటని విద్యార్థులు ప్రశ్నించారు. మమ్మల్ని ఇబ్బంది పెట్టడంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దామోదర్ సార్ పాత్ర ఉందని విద్యార్థులు మంత్రితో మొరపెట్టుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించిన మంత్రి ఆందోళన చెందాల్సిన పనిలేదని మీ కళాశాల భవనంలోనే జూనియర్ కళాశాల విద్యార్థులు మాత్రమే చదువుకుంటారని.... అనవసరంగా ఆందోళన చెందాల్సిన పనిలేదని వారికి సర్ది జెప్పారు. దీంతో విద్యార్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య, కళాశాల సిబ్బంది సురేందర్ రెడ్డి, దుర్గయ్యలతోపాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీపీఐ (ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలి

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి

నవతెలంగాణ-గజ్వేల్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ (ఎం) సిద్దిపేట జిల్లా మూడో మహాసభలు గజ్వేల్ పట్టణంలో డిసెంబర్ 1, 2 తేదీలలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి తెలిపారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని సీపీఐ (ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వంతో బైరాన్ పల్లి అమరుల స్ఫూర్తితో సిద్దిపేట జిల్లాలో భారత రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని రక్షించాలని ప్రజా సమస్యలు కార్మికులు, వ్యవసాయ కూలీలు ,కర్షకులు రైతులు, ఉద్యోగులు, పేదలు ,దళితులు, మహిళల బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. పేదలకు భూములు పంచాలని, ఇల్లు లేని వారికి ఇల్లు ఇవ్వాలని, రైతులకు మద్దతు ధర, సబ్సిడీ ఎరువులు ఇవ్వాలని ధరణి భూ సమస్యలు పరిష్కరించాలని



రికార్డులు సమగ్రంగా సరిచేయాలని భూ సమస్యలు పరిష్కరించాలని ఉద్యమించడం జరిగిందని తెలిపారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ముంపు గ్రామాల వారికి ప్యాకేజీలు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గ్రామాలలో ఉండి ప్రజలను చైతన్యం చేశారన్నారు. ఫలితంగానే ప్యాకేజీ పెరిగాయన్నారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన ఎర్రజెండా పోరాటం చేసిందన్నారు. పరిశ్రమలో పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ,పీఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ హాస్పిటలలో మెరుగైన వసతులు కల్పించాలని ప్రజలందరికీ అందుబాటులో అన్ని రకాల వైద్య సేవలు ఉంచాలని పోరాటాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయతీ, అంగన్వాడీ ,మున్సిపల్, ఆశా వర్కర్స్, మధ్యాహ్న భోజనం , భవన నిర్మాణం హమాలీ ,ఆటో ,లారీ డ్రైవర్లు ,మోటార్ ట్రాన్స్పోర్ట్ వర్కర్లు ,కంపెనీ కాంట్రాక్ట్ కార్మికులు , బీడీ విద్యుత్తు, ఆర్టీసీ, చేనేత, గీత వృత్తి పని కార్మికులు వివిధ రంగాల కార్మికులు ఉద్యోగుల కోసం, విద్యార్థి, యువజన ,మహిళ సమస్యలపై, ప్రజా సంఘాలుగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలందరి తరపున మధ్యతరగతి కార్మికుల ఉద్యోగుల తరపున పోరాడే ఎర్రజెండాను ఆదరించాలని గజ్వేల్ పట్టణంలో నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని సహాయ సహకారాలు అందించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, మండల కార్యదర్శి సందిటి రంగారెడ్డి, పట్టణ కన్వీనర్ కర్ణ కంటి వెంకట చారి పాల్గొన్నారు.

మెట్రోరైలును సంగారెడ్డి వరకు పొడిగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కార్యదర్శి జయరాజు
- మియపూర్ నుంచి పటాన్చెరు వరకు మెట్రోరైలు ప్రకటన పట్ల హర్షం
- తక్షణమే నిధులు కేటాయించి మెట్రో పనులు ప్రారంభించాలని డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

మెట్రో రైలును సంగారెడ్డి వరకు పొడిగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి కేకే భవన్‌లో సోమవారం జరిగిన సమావేశంలో జయరాజ్ మాట్లాడుతూ.. మియపూర్ నుంచి పటాన్చెరు వరకు మెట్రోరైలు వేస్తామని ప్రకటన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రోరైలును వేయాలని జిల్లాలో మొదట పోరాటం చేసింది సీపీఐ(ఎం) మాత్రమే అని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పటాన్చెరు నుంచి సంగారెడ్డి వరకు వందలాది మందితో పాదయాత్ర చేసినట్టు చెప్పారు. ఆ పోరాట ఫలితంగానే పటాన్చెరు వరకు మెట్రో వచ్చిందన్నారు. సంగారెడ్డి వరకు మెట్రో వచ్చే వరకు సీపీఐ(ఎం) పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య, ఏ.మాణిక్యం, యం.నర్సింలు, జిల్లా నాయకులు శ్రీనివాస్ , రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీలో ఎస్సీ, ఎస్టీ కార్మికులు, ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా ఆర్టీసీలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ కండక్టర్స్, డ్రైవర్స్ ఇతర ఉద్యోగుల పట్ల డిపో మేనేజర్స్, సీఐలు కక్షపూరితంగా వేధిస్తున్నారని.. వాటిని వెంటనే ఆపాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. మెమొలు ఇస్తూ.. ఏకపక్షంగా సస్పెన్షన్, సర్వీస్ రిమూవ్‌లు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. జిల్లాలో జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, బీహెచ్ఈఎల్ ఆర్టీసీ బస్సు డిపోలో కండక్టర్లుగా, డ్రైవర్లుగా, డిపోలో మెకానిక్‌లుగా, ఇతర సిబ్బందిగా ఎస్సీ, ఎస్టీకి చెందిన వారు సేవలందిస్తున్నారన్నారు. అయితే డిపో మేనేజర్స్, సీఐలు వారిపై పని ఒత్తిడి పెంచుతూ వేధిస్తున్నారన్నారు. డ్యూటీ సమయంలో పడుతున్న ఇబ్బందులను పై అధికారులకు చెప్పినా, మీడియాతో మాట్లాడినా, సోషల్ మీడియాలో పెట్టినా ఎలాంటి విచారణ లేకుండా ఉద్యోగం నుంచి రిమూవ్ చేస్తున్నారని ఆరోపించారు. మెదక్ రిజియన్ పరిధిలో ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను రీజినల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్తే 'నేను ఐఏఎస్ అధికారులు చెప్పితేనే వినను.. కింది స్థాయి ఉద్యోగులు మీరు చెప్పితే వినాల్నా?' అంటూ సాటి ఉద్యోగులతో అవమానకరంగా మాటాడడం సరికాదన్నారు. ఆర్ఎం, డీఎం, సీఐలు కలిసి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులను వేధించి, ఉద్యోగం నుంచి తొలగిస్తు న్నారన్నారు. వెంటనే వారి వైఖరి మార్చుకోవాలని లేని యెడల జిల్లా వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్, మల్లేశం, జిల్లా సహాయ కార్యదర్శులు మహేష్, జయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్, నరేష్, గంగారం, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సెన్సార్లపై అవగాహన ఏర్పరచుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో సెన్సార్లు పోషించే కీలక పాత్రపై విద్యార్థులు అవగాహన ఏర్పరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఏఎంఎస్ సెమీకండక్టర్స్-లో అనలాగ్ మిక్స్-డ్-సిగ్నల్ పరిశోధన-అభివృద్ధి డైరెక్టర్ డాక్టర్ ఏ.జీ.కృష్ణకాంత్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఇంటిగ్రేటెడ్ సీఎంవోస్, సెన్సార్ ఇంటర్-ఫేస్ సర్క్యూట్లు' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఖచ్చితమైన సెన్సార్ ఇంటర్‌ఫేస్‌ల కోసం డిజైన్ ట్రేడ్ఆఫ్లు, సమర్థవంతమైన సెన్సార్ సర్క్యూట్‌లను రూపొందించడానికి లోతైన పరిశోధనలు అవసరమని డాక్టర్ కృష్ణకాంత్ చెప్పారు. పారిశ్రామిక విప్లవం 4.0లో సెన్సార్లు కీలక భూమిక పోషిస్తున్నాయని, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ రంగం ఈ సెన్సార్ల ద్వారా రూపొందించిన డేటాపై ప్రాథమికంగా ఆధారపడుతుందన్నారు. అనలాగ్ సిగ్నల్స్ ద్వారా ఎదురయ్యే సవాళ్లను పరిష్కరిస్తూ, ఈ సిగ్నల్‌లను, వాటి సమగ్రతను కాపాడుకోవడానికి వెంటనే డిజిటల్ ఫార్మాట్‌లలోకి మార్చడం అత్యావశ్యకమని స్పష్టీకరించారు. ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ ఏదీ సంపూర్ణంగా ఉండదని, వాటి వైవిధ్యాలపై లోతైన అవగాహన కల్పించారు. వివిధ నెట్‌వర్క్ ప్రక్రియల్లో సర్క్యూట్ పటిష్టతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ అధ్యాపకుడు డాక్టర్ ఎం.ప్రశాంతరెడ్డి సమన్వయం చేశారు.



కులగణనకు అన్ని రకాల పాఠశాలల ఉపాధ్యాయులను కేటాయించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

కులగణనకు ఘణకులుగా అన్ని రకాల పాఠశాలల ఉపాధ్యాయులను కేటాయించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సాబేర్ అలీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను ఘణకులుగా నియమించడంతో పూర్తిస్థాయిలో ప్రాథమిక పాఠశాలలు మూసేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఒకరిద్దరు ఉపాధ్యాయులు, అరకొర సౌకర్యాలతో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్న ప్రాథమిక ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో విద్యేతర కార్యక్రమాలకు కేటాయించడం శోచనీయమన్నారు. సర్వే విధుల నుంచి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్న వారిని, వికలాంగులను మరియు చంటి పిల్లల తల్లులను మినహాయించాలని కోరారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో కేవలం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులనే కాకుండా ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, అలాగే ప్రభుత్వంతో గుర్తించబడి అర్హత కలిగిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యా యులను ఎన్యుమరేటర్‌గా నియమించి పాఠశాలల నిర్వహణకు ఆటంకాలు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఆరు నెలలకు ఒకసారి విధిగా మంజూరు చేయాల్సిన డీఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్‌కుమార్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రమణకుమార్, రాష్ట్ర కార్యదర్శి జీవన్ రాథోడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సమీ, షకీల్, సుందర్ రావు, శ్రీనివాసులు, ఎంకేశాలి, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.



'ఇంటింటి సర్వే'పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



నవతెలంగాణ-పటప్లల్లి

ఈనెల 6 నుండి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వే నిర్వహణపై ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సర్వే నిర్వహణ పట్ల ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని డిప్యూటీ తహసీసిల్దార్ షంబిరెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని రైతు భవనంలో ఎంపీడీవో శశి ప్రభ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి సర్వే నిర్వహణపై ఎన్యూమరేటర్లకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు మధ్యాహ్నం ఒకటి వరకు పాఠశాల తరగతులను ముగించి.. విద్యార్థులకు భోజనం వడ్డించిన తర్వాత ఇంటింటి సర్వే వీధుల్లో పాల్గొనాలన్నారు.కుటుంబాలకు సంబంధించిన సమాచారం మొత్తం ప్రొఫార్మాలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వైద్య ఆరోగ్యంపై నూతన పాలసీని అమలు చేస్తున్నాం

- నర్సాపూర్‌లో త్వరలో ఐసీయూ, ఎన్‌డిసి, అత్యవసర వైద్యశాఖ, ట్రామా కేంద్రాల ఏర్పాటు
- ఐదు పడకల దయాలసిస్ కేంద్రం ప్రారంభం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ ప్రాంతానికి త్వరలో ఐసీయూ ఎన్డీసీ ట్రామా అత్యవసర శాఖ లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వం వైద్య ఆరోగ్యం పై నూతన పాలసీని అమలు చేస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి 5 పడకల సామర్థ్యంతో రూ.50.00 లక్షల వ్యయంతో నిర్మించిన దయాలసిస్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం ప్రారంభించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌లతో పాటు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని దయాలసిస్ సెంటర్‌ను పారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ మెదక్ జిల్లా మెదక్ జిల్లా ఆసుపత్రిలో సుమారు 100 మందికి పైగా డయాలసిస్ రోగులు చికిత్స పొందుతున్నారని. 100 మందిలో, 22 మంది డయాలసిస్ రోగులు నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన వారిగా వివరించారు. ఈ 22 మంది డయాలసిస్ రోగులే కాకుండా సంగారెడ్డి జిల్లా, నిమ్స్, హైదరాబాద్, మల్లారెడ్డి ఆసుపత్రుల్లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికొందరు రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. నూతన దయాలసిస్ సెంటర్ 22 మంది డయాలసిస్ రోగులకు లబ్ధి చేకూరనుంది. ఏరియా హాస్పిటల్, నర్సాపూర్ - 5 పడకల కెపాసిటీతో దయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నర్సాపూర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 1 కమ్యూనిటీ హెల్త్ సెంటర్, నర్సాపూర్ పట్టణం మధ్యలో ఉంది, ఇందులో కౌడిపల్లి మొత్తం కలిపి సుమారు 2 లక్షల మంది జనాభా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మైపాల్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ , డిఎంహెచ్వో శ్రీరామ్, ఆసుపత్రి సూపరింటెంట్ పావని, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, అనంతరం గౌడ్, నాయకులు వెంకట్రాంరెడ్డి, నవీన్ గుప్తా, మన్సూర్, చంద్ర గౌడ్, చిన్న రమేష్ గౌడ్, ఎద్దు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రాధాకృష్ణ, సురేష్ నాయక్, ఉదయ్, రామా గౌడ్, అశోక్ గౌడ్, బుచ్చేష్ యాదవ్, సంఘసాని సురేష్, సత్యం గౌడ్, షేక్ హుస్సేన్, సుజాత ,సత్యం, దొంతి రవి, ఆసుపత్రి, సిబ్బంది, ప్రవీణ్, హాజీ, గోపాల్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ టీచర్స్‌కు బీఎల్ఓ డబ్బులు చెల్లించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

అంగన్‌వాడీ టీచర్స్‌కు పెండింగ్‌లో ఉన్న బీఎల్ఓ డ్యూటి డబ్బులు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా చేసిన డ్యుటి డబ్బులు బీఎల్ఓ పెండెంగ్ డబ్బులు చెల్లించాలన్నారు. ఎన్నికలు గడిచి 10 నెలలు గడుస్తున్నా.. ఇప్పటికీ డ్యూటీ డబ్బులు, బీఎల్ఓ డబ్బులు చెల్లిపో కపోవడం ఏమిటని ప్రశ్నించారు. నెలకు రూ.1000 చెల్లిస్తా మని చెప్పి.. అవి కూడా పై నుంచి వస్తే ఇస్తామన్నారు. ఇప్పటి వరకు పెండింగ్ డబ్బులు చెల్లించే వరకు కొత్త పనులు చేయబోమన్నారు. కాగా ఇప్పటివరకు కొంతవరకు చెల్లించామని.. మిగిలిన పెండింగ్ డబ్బులు కూడా చెల్లిస్తామని హామీ ఇచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్జున్, అంగన్వాడి అధ్యక్షురాలు నాగేశ్వరి, అనురాధ, టీచర్స్ బసంతి, మంగళ, భగ్య, స్వరూప, విరమణి, కమల, సుశీల తదితరులున్నారు.



భూ సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-న్యాల్‌కల్

రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జహీరాబాద్ ఆర్డీఓ రాంరెడ్డి అన్నారు. న్యాల్‌కల్ తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. రెవెన్యూ సమస్యల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాల యంలోని పలు రికార్డులను పరిశీలిం చారు. రైతులకు ఇబ్బంది కలగకుండా.. పనుల్లో జాప్యం చేయొద్దని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. పెండింగ్ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ శ్యామ్ రావు, రెవెన్యూ సిబ్బంది బిక్షపతి, సాయికుమార్ తదితరులున్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని చందాపూర్ శివారులో గల వెంకటేశ్వర కాటన్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జయప్రకాశ్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం రైతుల నుంచి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు కూడా దళారులను నమ్మొద్దని సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తిని విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మెన్ ప్రభు, మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మెన్ సదాకుల కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కంది కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ వడ్ల బింబాదర్ చారి, కాంగ్రెస్ నాయకులు చిరు,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్ట్‌లను ఖండించిన ఎమ్మెల్యేలు




నవతెలంగాణ-జహీరాబాద్, సంగారెడ్డి

తమకు రావాల్సిన బిల్లులను చెల్లించాలని ఛలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం సరికాదని జహీరాబాద్ ఎమ్మెల్యే కోనింటి మాణిక్‌రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరుతూ పోరుబాట పట్టిన వారిని అరెస్ట్ చేయడాన్ని తప్పుబట్టారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



రాష్ట్రస్థాయి యోగా పోటీలకు గంగారం విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-కొండాపూర్

ఎస్జీఎఫ్ 17 విభాగంలో మండలంలోని గంగారం ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమతి, లక్ష్మీ వర్షిత, 14 ఏండ్ల విభాగంలో పవిత్ర, ప్రవళిక రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పండరి నాయక్ తెలిపారు. వరంగల్‌లో ఈ నెల 8,9,10 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వారు పాల్గొంటారన్నారు. ఆ విద్యార్థులను అమ్మ ఆదర్శ కమిటీ చైర్మెన్ కళావతి, మాజీ సర్పంచ్ నర్సింలు, గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, భాస్కర్, రవి, శేఖర్, కాంతయ్య, నర్సింలు తదితరులు అభినందించారు.



పెండింగ్ పీఎఫ్, ఈఎస్ఐ వెంటనే జమ చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీఓ ఆఫీస్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ.. గత అనేక సందర్భాల్లో పీఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా,డబ్బుల్ని జమ చేయకుండా నిలక్షంగా వ్యవహరించడం సరింది కాదన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ ఆందోళన కొనసాగుతుందన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సీఐటీయూ)నాయకులు కామయ్య శ్రీనివాస్, యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, నాగమ్మ, తదితరులున్నారు



ఇంటింటి సర్వేపై ఎన్యుమరేటర్లకు శిక్షణ

నవతెలంగాణ-జహీరాబాద్

బీసీ గణనకు సంబంధించి ఎన్యుమరేటర్లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకోవాలని మండల ప్రత్యేక అధికారి బిక్షపతి సూచించారు. మండల పరిషత్తు కార్యాలయంలో సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, ఉపాధి, కుల సర్వే చేయడానికి ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్‌లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో మొత్తం 91 ఎన్యూమారెటర్స్, 9 మంది సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ రెడ్డి, ఎంఈఓ బసవరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మనూర్ : నాగలిగిద్ద ఎంపీడీఓ మహేష్‌రావు అధ్యక్షతన ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఇంటికి వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సర్వే చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్వే నిర్వహించే సిబ్బంది, అంగన్వాడీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో సర్వే చేపట్టడం సరికాదు

నవతెలంగాణ-న్యాల్‌కల్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులను తీసుకోవడం సమజసం కాదని న్యాల్‌కల్ ఎస్టిటి మండలాధ్యక్షులు శంకర్.. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన శిక్షణా సమావేశంలో అధికారుల ఎదుట వాపోయారు. శిక్షణా సమాచారం ఇవ్వలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వేలో ఒకే ఉపాధ్యాయుడు సమాచారం సేకరణ చేయాలంటే 45 నిమిషాల సమయం పడుతుందని.. దాంతో సమస్య ఎదురవుతుందని పలువురు ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఎలాంటి తప్పిదాలు జరగకుండా సమగ్ర వివరాలు సేకరించాలని సమావేశంలో శిక్షణలో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మారుతి రాథోడ్, ఎంపీడీవో రాజశేఖర్, శిక్షకులు వెంకటరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎంలు గురునాథ్, రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలోని సర్వే నెంబర్ ఒకటిని దానికి ఆనుకొని ఉన్న 58నెంబర్ భూములను సర్వే చేసి.. ప్రభుత్వ భూములు కాపాడాలని కోరుతూ జిన్నారం వాసులు జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. స్థానికంగా జిన్నారలోని సర్వే నెంబర్ 1లో ఉన్న మిషన్ భగీరథ ట్యాంక్, శివాలయం, తదితరాలు ఉన్నాయని హెచ్ఎండీఏ భూమిలోకి వెళ్లే రహదారి పక్కనే వున్నా సర్వే నెంబర్ 58 పట్టాదారులు మా భూమి అంటూ ఇటీవల కడీలు వేయడం వివాదాస్పదంగా మారిందంటూ ఫిర్యాదు చేశారు. గ్రామ ప్రజల సమక్షంలో రీసర్వే చేసి వివాదాన్ని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో మూడు సార్లు సర్వే చేయగా మూడు విధాలుగా వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే రెవెన్యూ పోలీసు తదితర అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ప్రజావాణిలో ఫిరాయదు చేసిన కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత నరసింహారెడ్డి, రమేష్, కాంగ్రెస్ నాయకుడు బురెడ్డి గారి రాజేందర్ రెడ్డి, హిందూ ధర్మ పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు వడ్ల ఆనంద్‌చారి, శివాలయం నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో రెహమాన్‌కు మూడో స్థానం

- అభినందించిన అదనపు జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాదులో నిర్వహించిన 68వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సంగారెడ్డి పట్టణంలోని శ్లోకాస్ శ్రీవాణి హైస్కూల్ ఏడో తరగతి చదువుతున్న మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ మూడో స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఆ విద్యార్థిని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అభినందించారు. దేశస్థాయిలోనూ మరింత ప్రతిభ కనబరిచి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. టీఎస్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఎండి జావిద్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడో స్థానంలో నిలవడం జిల్లాకే ఎంతో గర్వకారణమన్నారు. ఇప్పటివరకు సంగారెడ్డి జిల్లా నుంచి ఏ ఒక్కరు కూడా స్విమ్మింగ్ పోటీల్లో నెగ్గలేదన్నారు. రానున్న రోజుల్లో మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో మరింత కృషిచేసి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు.



ఆ విద్యార్థిని అభినందిస్తూ టీఎస్జీవోస్ పక్షాన అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నగదు పురస్కారం అందజేశారు. క్రీడల్లో రాణించేందుకు పాఠశాల తరపున విద్యార్థులకు పూర్తి మద్దతు ఉంటుందని ప్రిన్సిపల్ హసన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పద్మజ, డిప్యూటీ కాసిం బేగ్, టిఎన్జిఏస్ కార్యదర్శి బి రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి



నవతెలంగాణ-జోగిపేట

రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అక్సానిపల్లి పీఏసీఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి సూచించారు. ఆందోల్ మండల పరిధిలోని డాకూర్, అక్సానిపల్లి, తాలెల్మ, కంసాన్పల్లి గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలను జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ మక్త జగన్మోహన్‌రెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ధాన్యం తూకం వేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయన్నారు. తేమ శాతం 17 వరకు వస్తే తూకం వేస్తారన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని.. కొనుగోలు కేంద్రాలనుసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ పద్మనాభ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి .ఆర్. మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసిలు రాజిరెడ్డి, కశాలి రమేష్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి శ్రీహరి, సీఈఓ ఆంజనేయులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ఫ్ కంపెనీలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ

- పరిశ్రమలో సీఐటీయూను గెలిపిస్తే మెరుగైన ఒప్పందం చేస్తాం
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ బూచినెల్లి ఇండస్ట్రియల్ ప్రాంతంలోని ఆల్ఫ్ పరిశ్రమలో సీఐటీయూ జెండాను ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం బీఎంఎస్ ఆక్టివ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం, మెరుగైన వేతన ఒప్పందాల కోసం సీఐటీయూ నికరంగా పోరాడి నిలబడుతుందన్నారు. అనేక సౌకర్యాలు, చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు చేయడమే కాకుండా కార్మికులకు బ్రహ్మాండమైన వేతన ఒప్పందాలను కూడా చేసేది, చేస్తుంది సీఐటీయూ నే అన్నారు. అల్ఫ్‌లో కూడా రాబోయే ఎన్నికల్లో సీఐటీయూను గెలిపిస్తే.. అన్ని రకాల సమస్యల



పరిష్కారం, బ్రహ్మాండమైన వేతన ఒప్పందం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్ ఎస్.మహిపాల్, మహేంద్ర అండ్ మహేంద్ర, వివిధ పరిశ్రమల ప్రధాన కార్యదర్శులు, నాయకులు పి.రాజిరెడ్డి, సందీప్ రెడ్డి, రవి, బాబు, జబ్బార్, ప్రభాకర్, ఇస్మాయిల్, వహబుద్దీన్, బస్వరాజు, ఆర్. రాములు, మల్లేశ్, ప్రభాకర్, జి రాములు తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని సోలక్‌పల్లి, వావిలాల, ఊట్ల, జిన్నారం తదితర వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ బిక్షపతి సోమవారం ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో ముచ్చటించారు. అలాగే తూకం, ఇతరత్రా అంశాలపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నిర్వాహకులు, ఐకెపి ప్రతినిధుల నుంచి ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యపు కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని అదే క్రమంలో రైతాంగం వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.



పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట

రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మాధవి లత అన్నారు. సోమవారం అందోల్ మండల పరిధిలోని రామ్సన్‌పల్లి గ్రామం వద్ద ఉన్న రామకృష్ణ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందన్నారు. 10శాతం తేమ ఉన్న పత్తికి క్వింటాలకు రూ.7500 ధర కల్పిస్తారన్నారు. రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాలలోనే పత్తిని అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, ఆర్డీవో పాండు,



తహసిల్దార్ విష్ణు సాగర్, జోగిపేట మాజీ సర్పంచ్ ఎస్. కృష్ణారెడ్డి, మార్కెట్ సెక్రటరీ సునీల్, కంపెనీ యజమాని నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములు కాపాడాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

చేర్యాల గ్రామంలోని ఆలయ భూమి కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని.. ఆలయ భూమిని కాపాడాలని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో సదరు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కంది మండలం చేర్యాల గ్రామంలో సర్వే నెంబర్ 440లో 19 గుంటలు, సర్వే నెంబర్ 441లో 7 గుంటల భూమి రికార్డుల ప్రకారం ఉన్నదన్నారు. భూమిలో ఉన్న మహాదేవుని శివాలయంలో గత కొన్ని దశబ్దాలుగా పూజలు, ఇతర భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆలయం భూమికి అనుకోని ఉన్న పట్టా భూమిలో గత కొన్నేండ్ల క్రితం వెంచర్ చెసిన ప్రైవేట్ వ్యక్తులు.. ఇటీవల కాలంలో ఆలయ భూమిని చదును చెసి నిర్మాణాలు చేస్తున్నారన్నారు. వారికి గ్రామంలో కొంతమంది రాజకీయ నాయకుల సహకారం, పంచాయతీ సిబ్బంది సహకారం ఉందని ఆరోపించారు. ఆ విషయంపై గతంలో కంది తహసీల్దార్‌కి ఫిర్యాదు చేసినా.. ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి.. చేర్యాల గ్రామంలో ఉన్న ఆలయ భూమిలో వెలసిన అక్రమ నిర్మాణాలు తొలగించి.. ఆలయం భూమి కబ్జా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఆలయ భూములు ఆక్రమణ కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో అమృతప్ప, సాయికుమార్, మల్లేశం, రాములు, విష్ణుతో పాటు ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇంద్రేశంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ఏరియా కమిటీ కార్యదర్శి నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు సోమవారం మెమోరండం అందజేశారు. అనంతరం నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఇంద్రేశం గ్రామంలోని ఆర్కే నగర్ వన్, ఆర్కే నగర్ టు, పిఎస్ఆర్ టౌన్షిప్, సాయి కాలనీలలో గ్రౌండ్ మరియు రెండవ అంతస్తులకు అనుమతులు తీసుకొని, ఐదు అంతస్తుల బౌల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. 30 నుంచి 40 బహుళ అంతస్తుల నిర్మాణాలు అక్రమంగా జరుగుతున్నా.. ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఆర్కే నర్ వన్ అండ్ టూలలో ఇంటి నంబర్ల కేటాయింపులలో అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నారు. పోచారం సర్వే నెంబర్ 69,



ఇంద్రేశం మహాదేవపురంలో ప్లాట్ నెంబరు 41 లే అవుట్‌లో లేకున్నా కొత్తగా డాక్యుమెంట్లు సృష్టించి ప్లాటు కేటాయించి అక్రమ నిర్మాణాలు జరుగున్నా.. పంచాయతీ కార్యదర్శి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. వెంటనే అక్రమ నిర్మాణాల పైన చర్యలు తీసుకోవాలని బహుళ అంతస్తుల ను, నిర్మిస్తున్న బిల్డర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాములు, కుమార్ పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి





నవతెలంగాణ-సదాశివపేట, కొండాపూర్

ఐకేపీ, వీవోఏల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సదాశివపేట ఐకెపి ఆఫీస్, కొండాపూర్ వెలుగు ఆఫీస్ ఎదుట సోమవారం నిరసన చేపట్టారు. అనంతరం ఏపీఎంకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సదాశివపేటలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కొండాపూర్‌లో సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు మాట్లాడుతూ..ఎన్నికల ముందు వీవోఏలకు రూ.20 వేల వేతనం పెంచుతామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు. బకాయి ఉన్న శ్రీనిధి ఇన్సెంటివ్ డబ్బులను తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సంఘం నుంచి రూ.3000 వీవోఏలకు ఇవ్వాలన్నారు. ప్రతీ గ్రామ సంఘానికి ట్యాబ్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామాల్లో డ్వాక్రా మహిళల కోసం పనిచేస్తున్న వీవోఏలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.20 లక్షలు కల్పించాలన్నారు. వీవోఏల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈనెల 11, 12 తేదీల్లో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట 48 గంటల పాటు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బాబురావు హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సదాశివపేటలో వీవోఏ మండల నాయకులు నాగరాజు, అంజనేయులు , కృష్ణ,రాజు రోషన్, సత్యమ్మ ,జ్యోతి అరుణ, సరిత, కొండాపూర్‌లో అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్, జ్యోతి, నాయకులు రాజా గౌడ్, సురేష్, విజయలక్ష్మి, మమీన్మశీ, అండలు తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించినా.. ఖర్చు శూన్యం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి అయిదు నెలల క్రితం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం కౌన్సిల్ సమావేశంలో నిధులు కేటాయించినా.. ఇప్పటి వరకు పనులు ఎందుకు ఖర్చు చేయడం లేదని రెండో వార్డు కౌన్సిలర్ వారాల గోపాలమ్మ ప్రశ్నించారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అంబేద్కర్‌నగర్ కాలనీలో నివాసముంటున్నారని.. కాలనీ పట్ల ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, మున్సిపల్ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని లేని పక్షంలో కాలనీ వాసులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టులు





నవతెలంగాణ జహీరాబాద్

పెండింగ్ బిల్లులను చెల్లించాలని రాష్ట్ర సర్పంచ్‌ల జేఏసీ పిలుపుమేరకు ఛలో హైదరాబాద్ పోరు బాటకు బయలుదేరుతున్న జహీరాబాద్ మండల తాజా మాజీ సర్పంచ్‌లను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ మాట్లాడుతూ.. గ్రామ ప్రథమ పౌరులుగా ఉన్న మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో తాజా మాజీ సర్పంచ్‌లు రాజు, జగదీశ్వర్, చిన్నా రెడ్డి, విజయ్, అబ్రహం, కరణ్ రాజ్, జగన్ మోహన్, రాజు, శెట్టి రాథోడ్, రమేష్, తుంకుంట రాజు, పర్వేజ్ తదితరులు ఉన్నారు..

సదాశివపేట : ధర్నాలో పాల్గొననివ్వకుండా మండలానికి చెందిన తాజా మాజీ సర్పంచ్‌లను ఉదయం 5:00 గంటల నుంచే ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన మాజీ సర్పంచులు శ్రీనివాస్, పెద్ద గొల్ల శ్రీహరి యాదవ్, పబ్బాతి లక్ష్మారెడ్డి, కుమార్‌లు మాట్లాడుతూ.. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఎన్నో ప్రయాసలు పడి గ్రామాభివృద్ధికి సహకరిస్తే ప్రభుత్వ మారంగానే పెండింగ్ బిల్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం తగదన్నారు.చాలా మంది సర్పంచులు అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేశారని వెంటనే బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గుమ్మడిదల : ఛలో హైదరాబాద్‌కు వెళ్లకుండా మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులను గుమ్మడిదల పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచులు మాట్లాడుతూ.. అప్పులు చేసి గ్రామాలభివృద్ధి చేస్తే.. డబ్బులు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. బిల్లులు చెల్లించకపోవడంతో రాష్ట్రంలో అక్కడక్కడ సర్పంచులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి తమ సమస్యలను చెబుదామనుకుంటే.. పోలీసులు అరెస్టులు చేయడం సరికాదన్నారు. అరెస్టు అయిన వారిలో అభిశెట్టి రాజశేఖర్, వాసవి దామోదర్ రెడ్డి, పొన్నబోయిన వేణు, శంకర్, చిమ్ముల నరసింహారెడ్డి,హనుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కోహీర్ : ఛలో హైదరాబాద్ పోరుబాటకు బయలుదేరుతున్న మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లను కోహీర్ ఎస్సై గోపతి సతీష్ ఆధ్వర్యంలో అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు రవి, కిరణ్, ఎం.నర్సింలు మాట్లాడుతూ.. గత రెండేండ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో సర్పంచులు అప్పుల పాలయ్యారన్నారు. వెంటనే ప్రభుత్వం బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మదిరి మాజీ సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ కృష్ణ, సిద్ధప్ప, నాగేష్, ఆనంద్, శేఖర్ తదితరులున్నారు.



ప్రయాణం.. ప్రమాదకరం

నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలోని మ్యూజియం గుండా మండల కేంద్రం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వర్షకాలంలో కురిసిన వానలకు రోడ్డు అంచులు కోతకు గురై కాల్వను తలపిస్తున్నది. ఆ రహదారికి రెండు వైపులా గోడ నిర్మాణం కలిగి, అలాగే రోడ్డుకు ఒకవైపు దిమ్మెలతో కలిగిన మిషన్ భగీరథ వాటర్ పైపులు, మరొకవైపు వర్షపు నీరు ద్వారా కోతకు గురైన కాలువపిచ్చి మొక్కలతో నిండి ఉన్నది. దాంతో ఆ ఘాట్ రోడ్డులో ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఈ సమస్యపై పలుసార్లు పత్రికల్లో ప్రచురితమైనా.. సంబంధిత అధికారులు తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి.. సమస్యను వెంటనే పరిష్కరించాలనిట కోరుతున్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామానికి ఎలాంటి అవసరాలు ఉన్నా వాటన్నిటిని తీరుస్తానన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని మంజూరు చేయాలన్నారు. సిసి రోడ్లకు రూ.80 లక్షలు మంజూరు చేయాలని, మహిళలకు మహిళా మండలి భవనం మంజూరు చేయాలని అదేవిధంగా గ్రామపంచాయతీ భవనం కూడా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాములు, సిసి లక్ష్మి, రేణుక, మారుతి, మహేందర్, నసీరుద్దీన్, కృష్ణారెడ్డి, నార్లాపూర్ మాజీ సర్పంచ్ రామస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగరాజు, శ్రీశైలం, బోయిని మహేష్, సూరా రాములు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి హస్తాల్పూర, నెల్లూరు, గ్రామాల్లో సోమవారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సొసైటీ చైర్మన్ అనంతరెడ్డి సీఈవో సిద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ అనంత రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్విని చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆర్గాలం పండించిన ధాన్యాన్ని దళారుల కమ్మకుండా కొనుగోలు కేంద్రాల లో విక్రయించి ఆర్థికంగా నిలతొక్కుకోవాలని సూచించారు. ఈ ఏడాది కొనుగోలు సెంటర్లో తూకం వేయడంలో జాప్యమైన మాట వాస్తవమేనని రైస్ మిల్లర్లకు ప్రభుత్వానికి సరైన ఒప్పందం లేక జాప్యం జరిగిందన్నారు. రేపో మాపో తూకం వేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలు రైతులకు కల్పించడం జరిగిందన్నారు.

ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదుకు మూడు రోజులే గడువు

- ఆర్డీవో జయచంద్ర రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

ఎమ్మెల్సీ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటు హక్కు నమోదు చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవడానికి 3 రోజుల సమయం ఉన్నదని ఆర్డీవో జయచంద్రా రెడ్డి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటర్లుగా పేరు నమోదు చేసే ప్రక్రియ ఈనెల 6వ తేదీతో ముగియనున్నందున తూప్రాన్ రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ యందు దరఖాస్తులు సమర్పించాలన్నారు. స్థానిక తుప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మెన్ నందాల శ్రీనివాస్ ఎమ్మెల్సీ ఓటు హక్కు దరఖాస్తులు సమర్పించినట్లు అధికారులు తెలిపారు.

ముందస్తుగా మాజీ సర్పంచ్‌ల అరెస్టు



నవతెలంగాణ-వెల్దుర్తి

గత ప్రభుత్వంలో సర్పం చులుగా ఉండి గ్రామాల్లో అభివృద్ధి పనుల నిర్వహించిన బిల్లులు రాకపోవడంతో సోమ వారం హైదరాబాదులో నిర్వ హించిన ఆందోళన కార్యక్రమానికి తరలి వెళుతున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వెల్దుర్తి మండలం ధర్మారం సర్పంచ్ శంకర్ రెడ్డి, బస్వాపూర్ సర్పంచ్ మల్లేశం గౌడ్, మన్నేవారి జలాల్పూర్ గ్రామ సర్పంచి భర్త కృష్ణను పోలీసులు ముందస్తుగా అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు కానిస్టేబుల్ లయకలి తెలిపారు. ఈ మాజీ సర్పంచులు మాట్లాడారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన డబ్బులు ఇంతవరకు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

హ్యుమెన్స్ రైట్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు పవన్



నవతెలంగాణ-టేక్మాల్

హ్యుమెన్స్ రైట్స్ రెడరేషన్ టేక్మాల్ మండల అధ్యక్షులుగా పవన్‌ను నియమించారు మహాసేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ టేక్మాల్ మండలం సాలోజి పల్లి గ్రామానికి చెందిన కొడపాక పవన్‌ను నియమిస్తూ మెదక్ పట్టణంలో శాలువతో సన్మానించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్, ఆల్ ఇండియా రీజినల్ డైరెక్టర్ రాంబాబు, అంజలి మెదక్ జిల్లా అధ్యక్షులు నర్సింలు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి నర్సింలు వివిధ మండల అధ్యక్షులు పాల్గొన్నారు

కుటుంబ సమగ్ర సర్వేపై టీచర్లకు శిక్షణ తరగతులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం కులగణన,సమగ్ర కుటుంబ సర్వేపై టీచర్లకు అవగాహన కల్పించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో కుటుంబ సర్వే వివరాలను సేకరించాలని ఆదేశించారని. ఇట్టి కార్యక్రమం పై టీచర్లకు శిక్షణ కార్యక్రమం చేపట్టమన్నారు. ఈ సర్వే నవంబర్ 6 నుండి 18 తారీకు వరకు కొనసాగుతుందని. గ్రామాలలో ప్రతి ఒక్కరూ వారి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాజిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి,ఎంపీఓప్రవీణ్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, ఆర్ఐ ప్రీతి,ఎంపిడివో జూనియర్ అసిస్టెంట్ వినయ్,ఆయా గ్రామాల కార్యదర్శిలు వెంకట నరసింహారెడ్డి, ప్రశాంత్ గౌడ్, నర్సింలు, గీతాంజలి, చంద్రహాస్, భాగ్యలక్ష్మి, యాదవలక్ష్మి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 6న ఇంటింటి సర్వే ప్రారంభం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలో నవంబర్ 6నుంచి సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించడానికి గాను తహశీల్దార్ విజయలక్ష్మి సోమవారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అధికారులకు,మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో తహశీల్దార్‌తో పాటు ఎంఈఓ పర్వతి సత్యనారాయణలు పాల్గొని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దళారుల కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీఆర్ఎస్ నాయకుడు మాజీ సర్పంచ్ నాగరాజ్



నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో మీనవేషాలు వేస్తుందని బిఆర్ఎస్ నాయకుడు మాసాయిపేట మాజీ సర్పంచ్ నాగరాజు అన్నారు. సోమవారం మాసాయిపేట మండలం కేంద్రం మాజీ సర్పంచ్ చిట్టిమిల్ల నాగరాజు ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. గత ప్రభుత్వం రైతుల పక్షాన ఉండి రైతులు పండించిన వరి ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆగమేగాల మీద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అటు దళారులకు కొమ్ముకాస్తుందన్నారు. నామమాత్రంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తూకం వేయక ధాన్యాన్ని దళారుల పాలు అయ్యే విధంగా కాలయాపన చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను మాని ధాన్యం కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతుల పక్షాన ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని పవువురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నార్సింగి

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని పలువురికి తీవ్ర గాయాలైన సంఘటన స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి లోని మిర్జాపల్లి - నార్సింగి దారిపై జరిగింది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం శేరీపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ళ శంకర్ (31), అతని అన్న కుమారుడు నేరెళ్ల అరవింద్ (12) తమ టీవీఎస్ వాహనం పై స్వంత పని మీద నార్సింగి వెళ్లి రాత్రి 8 గం లకు తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో మార్గ మధ్యంలో నర్సాపూర్‌కు చెందిన కిరణ్ కుమార్ శేరిపల్లి నుండి నార్సింగి వైపు అతివేగంతో, అజాగ్రత్తగా తన పల్సర్ బైక్ తో శంకర్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు. ఈ ఘటనలో టీవీఎస్ వాహనం పై ప్రయాణిస్తున్న శంకర్ కు కాలు విరగగా, అరవింద్ కు ముఖం పై తీవ్ర గాయాలు కాగా పల్సర్ పై ప్రయాణిస్తున్న కుమార్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారికి అంబులెన్స్ లో రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. శంకర్, అరవింద్ లకు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి లోని మెడికేర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నేరేళ్ళ శంకర్ సోదరుడు నేరేళ్ల స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ తెలిపారు.

సహకార సంఘం భవనం ప్రారంభం

- హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గేటు సమీపాన నూతనంగా రూ.54 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. సోమవారం సొసైటీ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవన కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరై మెదక్ ఎంపీ రఘునందన్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మీ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ కరుణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, తాలుకా ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి , ఏడిఏ పుణ్యవతి, రాష్ట్ర నాయకులు చిలుముల శేష సాయి రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ చిలుముల చిన్నంరెడ్డి, మాజీ ఎంపీపీ రాజు నాయక్ మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు గుంజరి ప్రవీణ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మాజీ సర్పంచులు ఎల్లం, నాయికోటి శ్యాంసుందర్రావు, ఎంపీడీవో శ్రీనివాస్ తహశీల్దార్ ఆంజనేయులు ఆర్ఐ శ్రీహరి, ఏవో స్వప్న, ఏ ఈ కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు కాజీపేట రాకేష్, నాయకులు బాన్సువాడ మహిపాల్ రెడ్డి, వీరయ్య, సొసైటీ సీఈవో దుర్గ గౌడ్, సొసైటీ డైరెక్టర్లు, సిబ్బంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పార్టీ జిల్లా నూతన కమిటి ఎన్నిక



నవతెలంగాణ-మెదక్ టౌన్

నవంబర్ 2,3 తేదీలలో తూప్రాన్ పట్టణంలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా 15 వ మహాసభలు జయప్రదంగా ముగిశాయి. మహాసభల సందర్భంగా 15 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శిగా కడారి నర్సమ్మను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కె.నర్సమ్మ మాట్లాడుతూ నూతన జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గా ఏ.మల్లేశం, కె.మల్లేశం, బి.బస్వరాజు, ఏ.మహేందర్ రెడ్డి, బి.బాలమనిలు ఎన్నికయ్యారని తెలిపారు. కె.నాగరాజు, కె.బాగయ్య సంతోష్, డి .మల్లేశం, అబ్బాస్,అనుష, ప్రవీన్ కుమార్, అజయ్ కుమార్ మరొక్కరు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిరయ్యారని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా 18 రకాల తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మహిళలపై వేధింపులు ఆపాలని కార్మికులందరికీ కనీస వేతనం చెల్లించాలని కోరారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, కూలి పెంచాలని, భూమి పంచాలని, కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడులను రద్దు చేయాలన్నారు. వేతనాల కోడ్ రద్దు, వేతనాలు అక్యుపేషన్, ఇండస్ట్రియల్ రిలేషన్ కోడ్, సామాజిక భద్రత ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కనీస వేతనం రూ 26/ వేలు చెల్లించాలని, గ్రామీణ ఉపాధి హమీ చట్టాన్ని అమలు చేయాలని, పరిశ్రమల్లో ఉపాధి కల్పించాలని, వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కోరారు. బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని మహాసభ తీర్మానం చేసిందన్నారు. జిల్లా మహాసభలకు సహకరించిన ప్రజానీకానికి, కార్మిక వర్గానికి, శ్రేయోభిలాషులకు, అందరికీ సీపీఎం పార్టీ జిల్లా కమిటి తరపున ధన్యవాదాలు తెలిపారు

రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి



నవ తెలంగాణ- కౌడిపల్లి

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యాలు బాగుపడినట్టు చరిత్రలో లేదని ప్రభుత్వం అధికారంలోకొస్తే రైతులను ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఎద్దేవా చేశారు సోమవారం మండల పరిధి మహమ్మద్ నగర్ గేటు వద్ద నూతనంగా నిర్మించిన వ్యవసాయ సహకార సంఘం భవన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అధికారంలోకి రాకముందు అన్ని విధాలుగా ఆదుకుంటామని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక రైతన్నలను నడిరోడ్డుపైకి తెచ్చారని మండిపడ్డారు. ధాన్యానికి బోనస్ రూ.500 లు ఇస్తామని చెప్పి ఇప్పుడు కేవలం సన్న రకానికి కొలతలు వేసి బోనస్ ఇస్తామనడం విడ్డూరమన్నారు. కొనుగోలు సెంటర్ల వద్ద ధాన్యం వర్షంలో నానుతు ఎండలో ఎండుతూ ధాన్యం పోక రైతులు పడిగాపులు కాస్తున్నారని కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు టార్పాలిన్ అందజేయడం లేదని వెంటనే ప్రభుత్వం స్పందించి త్వరితగతిన ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రజాక్షేత్రంలో పోరాడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంతోష్ కుమార్ రెడ్డి ,మాజీ సిడిసి చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి మాజీ ఎంపీపీ రాజు, మాజీ ఎంపిటిసిల పొరం మండల అధ్యక్షులు గుంజరి ప్రవీణ్ కుమార్ నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా మాజీ సర్పంచ్లు ఎల్లం, నాయి కోటి శ్యాంసుందర్రావు, నాయికోటి లింగం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరా రెడ్డి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్ బిజెపి పార్టీ అధ్యక్షుడు కాజీపేట రాకేష్ ,బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాజీపేట రాజేందర్ నాయకులు మహిపాల్ రెడ్డి ఎల్లం, మాణిక్య రెడ్డి, నాయకులు నవీన్ కుమార్, బెస్త అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని శంకాపూర్ గ్రామంలో సోమవారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్, ఎంపిడిఓ ఆనంద్ ఎమ్మెల్యేకు మొక్కలు ఇచ్చి స్వాగతం పలుకగా కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 475 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని, అందులో భాగంగా శంఖాపూర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ధర్నాలు చేయవలసి వచ్చేదని గుర్తు చేశారు. తమది ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం కాబట్టి రైతులకు ఇచ్చిన హామీ మేరకు చిత్త శుద్ధితో సన్న వడ్లను ఐదు వందల బోనస్ అదనంగా ఇస్తున్నామన్నారు. రైస్ మిల్లర్ల తో చిన్న సమస్య ఉన్నదని, సమస్యను పరిష్కరించి వెంటనే కొనుగోలు ప్రారంభిస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం అశోక్, ఆర్ఐ మేఘన, ఐకేపీ సీసీ సుల్తానా, ఏంఏఓ మెంగని యాదగిరి, ఏ ఈ ఓ దివ్య, ఏ ఈ స్వప్న, స్థానిక పంచాయితీ కార్యదర్శి మౌనిక, కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, నార్సింగి పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణ, మండల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఆదర్శ మల్క్యాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి బూరుగుపల్లి ప్రతాపరెడ్డి సోమవారం బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్క్యాపూర్ గ్రామానికి చెందిన వడ్డే రాజు ఈ మధ్యకాలంలో మరణించడంతో అతని కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం ఆదే గ్రామానికి చెందిన ఎర్ర బూదమ్మకు చెందిన పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైన సంఘటన స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఇరువురు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ గోపి నాయక్, బిఆర్ఎస్ నాయకులు చంద్రం, స్వామి, బాబు, సత్యం, రాజు, పరమేశ్వర్, కృష్ణ, యాదగిరి, సాయిలు, జముల నాయక్, శ్రీనివాస్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల నిరసన కార్యక్రమం



నవతెలంగాణ-నార్సింగి

పెండింగ్ బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులు తలపెట్టిన సిఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమానికి తరలివెళ్ళకుండా పోలీసులు సర్పంచులను ముందస్తుగా అరెస్టు చేశారు. సర్పంచుల ముందస్తు అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చేసిన నిరసనలో నార్సింగి తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబులు పాల్గొని నిరసన తెలిపారు. సర్పంచులకు రావల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

సమాజాన్ని విద్యాపరంగా చైతన్య పరచడంలో గ్రంథాలయాల పాత్ర కీలకం

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్, మెదక్ గ్రంథాలయ చైర్మన్‌గా చిలుముల సుహాసిని రెడ్డిని ప్రమాణ స్వీకారం చేయించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా గ్రంథాలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ, నూతన గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, నరసాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్, డి పి సి కార్యదర్శి సుప్రభాత రావు, సంబంధిత అధికారులతో కలిసితో కలిసి మంత్రి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రంథాలయ చైర్మన్‌గా చిలుముల సుహాసిని రెడ్డి మంత్రి సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు విద్యావంతులు కావడానికి విద్యావంతమైన సమాజానికి ప్రధాన పాత్ర పోషించేది లైబ్రరీలేనని అన్నారు. మెదక్ జిల్లా లైబ్రరీ అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఒక పుస్తకం తోనే సమాజ మార్పు సంతరించుకుంటుందన్నారు. పిల్లలు విద్యావంతులు అవడం ఎంత ముఖ్యమో సంస్కారవంతులు అవ్వడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు సంస్కారం లేని విద్య గుడ్డివిద్యా అని అన్నారు. సమాజంలో సంస్కారం పెద్ద పాత్ర పోషిస్తుందని అనే భావన కలగాలన్నారు. మన చరిత్ర మన త్యాగజనుల చరిత్ర మన పిల్లలకు తెలియపరచాలన్నారు. స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ యువత బంగారు భవిష్యత్తుకు గ్రంథాలయాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఆధ్వర్యంలో గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి మంత్రివర్యులు సలహాలు సూచనలతో ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- గజ్వేల్ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి భూరుగుపల్లి ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను (ప్రారంభించాలని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి బూరుపల్లి ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఆదర్శ గ్రామం మల్క్యాపూర్ గ్రామంలో రైతులు పండించి ఆరబెట్టిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడుతూ ఐకెపి సొసైటీ వడ్ల కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించకుండా రైతులపై చిన్నచూపు చూస్తున్నారన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తక్కువ ధరకు వడ్లను అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేయని పక్షంలో రైతులతో జాతీయ రహదారిపై రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణ గౌడ్, మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, గౌడ్ పిఏసిఎస్ డైరెక్టర్ గోపి నాయక్ నాయకులు చంద్రం స్వామి బాబు సత్యం రాజు పరమేశ్వర్ కృష్ణ యాదగిరి సాయిలు జముల నాయక్ శ్రీనివాస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

దళారుల ఉచ్చులో వరి ధాన్యం రైతులు

- తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ : పప్రభుత్వ వైఖరి వల్ల రైతులు దళారుల ఉచ్చులో పడుతున్నారని తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకులతో మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో పిఏసిఎస్ తూప్రాన్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదన్నారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి, రైస్ మిల్లులకు పంపించి, సంబంధిత రైతులకు మద్దతు ధర కల్పించాలని కోరారు. వరి ధాన్యం డబ్బులు రైతు అకౌంట్లో జమ చేయాలన్నారు. సొసైటీ కొనుగోలు వద్ద హమాలీలు లేరని,గన్ని బ్యాగులు లేవని,కనీస నీటి వసతులు కల్పించడం లేదన్నారు. ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని,లేనిపక్షంలో రైతులతో కలిసి రోడ్డుపై ధర్నా చేస్తామన్నారు. 10 వ వార్డు బ్రాహ్మణపల్లి,పడాలపల్లి గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో బోర్డుల ఏర్పాటు



నవతెలంగాణ-నార్సింగి

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే, క్రయ విక్రయాలు జరిపితే, అన్యాక్రాంతం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక తహశీల్దార్ షేక్ కరీం హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని సర్వే నంబర్ 464 లో, మండల పరిధి గ్రామమైన భీంరావ్ పల్లి శివారులో ఉన్నది. ప్రభుత్వ భూమి అని, ఇట్టి భూమికి క్రయ విక్రయాలు జరపరాదని, అన్యాక్రాంతం చేయకూడదని హెచ్చరిస్తూ ఆర్ఐ సుధాకర్, సర్వేయర్ శ్రీకాంత్‌లు తహసీల్దార్ ఆదేశాల మేరకు బోర్డులను ఏర్పాటు చేశారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి



నవతెలంగాణ-టేక్మాల్

రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నడిపిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యాన్ని విక్రయించాలని పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ధనురా గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతుల వద్ద నుంచి ప్రతి ధాన్యం గింజను కొనడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతులు ధీమాగా ఉండాలని చెప్పారు. తూర్పారపెట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొని వస్తే మంచి ధర వస్తుందన్నారు. తేమ లేకుండా ధాన్యాన్ని ఎండబెట్టాలని సూచించారు. దళారులకు అన్ని మోసపోవద్దని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగవని ఆయన భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ పులి సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సుబేదార్ మాన్ కిషన్, సత్యనారాయణ, పులి రవి, సర్వని మల్లేశం, శ్రీధర్ ఆచారి, పిఏసిఎస్ సిబ్బంది ఉన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం

నవ తెలంగాణ-టేక్మాల్

సుదీర్ఘకాలంగా మండల పరిధిలోని సల్మాన్ కుంట తండాలో ఉపాధ్యాయునిగా పనిచేసిన రాజును తండాకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. రాజు (ఉపాధ్యాయుడు) 10 సంవత్సరాల క్రితం పాఠశాలకు వచ్చి విద్యార్థులకు ఆటపాటలతోపాటు చదువును అందించారన్నారు. గిరిజన పిల్లలకు భాష అర్థం కాకుండా తనదైన శైలిలో పాఠాలు బోధించేవాడన్నారు. ఇక్కడి నుంచి వదిలిపెట్టడానికి ఇష్టం లేకపోయినా బదిలీ సహజమేనన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ అంగన్వాడి టీచర్ మారోని వార్డు మెంబర్లు ఉన్నారు.



మాజీ సైనికుల సంక్షేమానికి తోడ్పాటు అందించాలి

- సిద్దిపేట జిల్లా సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు జి సురేందర్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



మాజీ సైనికుల సంక్షేమానికి తోడ్పాటు అందించాలని సిద్దిపేట జిల్లా సైనిక సంక్షేమం సంఘం అధ్యక్షుడు జి.సురేందర్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి కి సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బరోసా కల్పించారన్నారు. మున్సిపాలిటీ పరిసర ప్రాంతంలో మాజీ సైనిక సంఘం భవన నిర్మాణానికై వెయ్యి గజాల భూమిని కేటాయించాలని కోరారు. కలెక్టరేట్‌లో ఒక సర్వీస్ మెన్ సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్‌మెన్ సెల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నీల చంద్రం, ట్రెజరీ జోజి, సహాయ కార్యదర్శి స్పైలాబ్ రెడ్డి, ముఖ్య సలహాదారుడు ఎం వెంకట్రాంరెడ్డి, జె మల్లేశం, రేగయ్య, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల ఎంపిక

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేయాల్సిన పనుల ఎంపికపై సోమవారం ఏపీవో ప్రభాకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్టోబర్ 2 నుంచి నవంబర్ 20 వరకు ప్లానింగ్ ప్రాసెస్ చేసి పనులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే అక్టోబర్ 29 నుంచి నవంబర్ 4 వరకు గౌరవెల్లి గ్రామంలో పనులను గుర్తించి, గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ వెంకటేశ్వర్లు, టిఏ ఉమేష్, కార్యదర్శి నిర్మల, గౌరవెల్లి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటస్వామి, గోవర్ధనగిరి ఫీల్డ్ అసిస్టెంట్ పి. వెంకటస్వామి, అంతక పేట ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, పోతారం(జే) కనకయ్య, ధర్మారం బాబు, తదితరులు, పాల్గొన్నారు.

సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్

నవతెలంగాణ-గజ్వేల్



సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్న సర్పంచులు పదవీకాలం అయిపోయి 11 నెలలు అవుతున్నా ఇప్పటివరకు బిల్లులు ఇవ్వక పోవడం సిగ్గుచేటన్నారు. వందల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు చెల్లిస్తూ గ్రామాల అభివృద్ధి కోసం చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను అవమానపరచడమేనన్నారు. సర్పంచులు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ప్రయత్నం చేస్తే సర్పంచ్లను అరెస్టులు చేస్తారా అని ప్రశ్నించారు. సర్పంచులు చేసిన పనులకు వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం ఆరేపల్లి శివారులోని స్వాతి కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం తేమ లేకుండా కేంద్రాలకు పత్తిని తరలించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. కాటన్ మిల్ యజమానులకు కొనుగోళ్లపై పలు సూచనలు చేశారు.

జాతీయ జట్టుకు నక్కల భవిష్య రెడ్డి ఎంపిక

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మండలంలోని మర్రి ముచ్చాల గ్రామానికి చెందిన నక్కల భవిష్య రెడ్డి జాతీయ స్కూల్ గేమ్స్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 6 తేదీ నుండి 10వ తేది వరకు ఉత్తరప్రదేశ్ లోని భారెల్లిలో జరిగే 68వ జాతీయ పాఠశాలల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రం నుంచి నక్కల భవిష్యరెడ్డి పాల్గొంటుంది. గత సెప్టెంబర్‌లో జరిగిన సిఐఎస్‌సిఈ, నేషనల్ వాలీబాల్ కేటగిరిలో తమిళనాడులో జరిగిన పోటీలలో ఈ జట్టు ప్రథమ స్థానం సాధించింది.

అథ్లెటిక్స్ పోటీలలో విద్యార్థినుల ప్రతిభ

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు మంచి ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నీలకంఠ మనోహర్ తెలిపారు. ఎంపికైన వారిలో హారిక, ఇందు, అక్షయ, జానకి ఉన్నారన్నారు. విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ పాతూరి సుజాతను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం పట్ల ఖండన

నవతెలంగాణ-నంగునూరు



తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట సోషల్ మీడియా ఇంచార్జి ఆకుబత్తిని రాము తెలిపారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన నాయకులు రచ్చ సిద్ధు, దాసరి రమేశ్, కొండిల్లా రాజు, పాపిగారి నరేశ్, గౌరబోయిన స్వామితో కలిసి మాట్లాడుతూ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఏడాది కాలంగా అడిగినా ఇవ్వక పోవడం సిగ్గుచేటన్నారు. సర్పంచుల కుంటుంబాలు రోడ్డున పడే దాకా ప్రభుత్వం స్పందించదా అని పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన మాజీ సర్పంచ్‌లను బేషరతుగా విడుదల చేయాలని కోరారు.

ఛాంపియన్‌షిప్ సైక్లింగ్ పోటీలకు వెళ్లిన క్రీడాకారులు

నవతెలంగాణ-సిద్దిపేట



9వ అంతర్ జిల్లా స్థాయి రాష్ట్ర ఛాంపియన్ షిప్ సైక్లింగ్ పోటీలు జనగామలో జరగనున్నాయని సిద్దిపేట ఖేలో ఇండియా సెంటర్ నుంచి క్రీడాకారులు వెళుతున్నట్లు సెంటర్ కోచ్ సంజీవు తెలిపారు. సోమవారం ఖేలో ఇండియా సెంటర్ వద్ద ఆయన మాట్లాడుతూ జనగాం జిల్లాలో 4 నుండి 6 వరకు పోటీలు జరగనున్నాయని, అండర్ 14, 16, 18, పురుషులు, మహిళల విభాగంలో సిద్దిపేట జట్టు పాల్గొంటున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు జిల్లా క్రీడల శాఖ అధికారి జయదేవ్ ఆర్య అభినందనలు తెలిపారు.

గజ్వేల్ ఆర్డీవోను సన్మానించిన టీఎన్జీవోస్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి వివిఎల్ చంద్రకళను టిఎన్జీవోస్ పక్షాన ఘనంగా సన్మానించారు. సోమవారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ నాయకులు లింగం, రాజశేఖర్ రెడ్డి, నాగభూషణం, ప్రవీణ్, నరేష్ చారి, సలహావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక కుల గణన సర్వేపై ఎన్యుమరేటర్లకు శిక్షణ

నవతెలంగాణ-కొండపాక



సామాజిక, కుల ఆర్థిక గణన సర్వేపై కొండపాక, కుకునూర్ పల్లి మండలాల్లో సోమవారం ఎన్యుమరెటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొండపాకలో తహసీల్దార్ దిలీప్ నాయక్, ఎం ఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, కునుర్పల్లిలో తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డి, ఎంఈఓ బి.సత్తయ్య,మాస్టర్ ట్రైనీ శ్రీనివాసరెడ్డి శిక్షణను ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేను అన్నివివరాలు సేకరించి విజయవంతం చేయాలని సూచించారు.

నూతన తహసిల్దారుగా హరికిషన్

నవతెలంగాణ-మిరుదొడ్డి



మిరుదొడ్డి మండల నూతన తహసిల్దారుగా హరికిషన్ బాధ్యతలు చేపట్టారు. మిరుదొడ్డిలో తహసిల్దారుగా పనిచేసిన గోవర్ధన్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లడంతో, డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న వీరేశంకు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల జరిగిన బదిలీలో సిద్దిపేట రూరల్ తహసిల్దార్‌గా పని చేసిన హరికిషన్‌ను మిరుదొడ్డి తహసిల్దార్‌గా నియమించారు. సోమవారం తహశీల్దార్‌గా హరికిషన్ బాధ్యతలు తీసుకోవడంతో రెవెన్యూ సిబ్బంది తహసిల్దార్‌కు పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ఏమైనా భూ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి, ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వీరేష్, ఆర్ఐ రాజ్‌కుమార్, కొండల్ రెడ్డి, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి.

- జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్



నవతెలంగాణ-గజ్వేల్: తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని ఆ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు నరేందర్ డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా లోని దిలావర్పూర్ గ్రామంలో ఇథనాలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా, రైతులకు అండగా నిలబడి నిరాహార దీక్షలో పాల్గొన్నాడని నిర్మల్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్‌ను సస్పెండ్ చేశారన్నారు. ఉపాధ్యాయ సమస్యలతో పాటు సామజిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఫెడరేషన్ పని చేయడం ఫెడరేషన్ విధానంలో భాగమని, వెంటనే బేషరతుగా సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం

- సీపీఐఎంతో ప్రజలు కలిసి రావాలి.
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-కొండపాక



ఎంతటి ప్రజా సమస్యలకైన ఎర్ర జెండా పోరాటాలతోనే పరిష్కారం చూపబడతాయని, పట్టుదల అంకితభావంతో ప్రజలు సీపీఐ(ఎం) నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నేడు ప్రభుత్వాలు మారినప్పటికి ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటున్నాయని, ఏండ్ల తరబడి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ఇంకా సమస్యలు పెరుగుతున్నాయి. తప్ప తగ్గడం లేవన్నారు. ప్రజలు సంఘటితమై సిపిఎం నిర్వహించే పోరాటాల్లో పాల్గొని ప్రజా సమస్యలను సాధించుకోవాలని నేడు గ్రామంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేక అనేక కుటుంబాలకు రేషన్ కార్డులు లేక అర్హులైన వారందరికీ పెన్షన్లు రాకపోవ డంతో చదువుకున్న యువత ఉద్యోగ అవకాశాలు లేక దిక్కు తెలియని పరిస్థితుల్లో భవిష్యత్తు ఏమిటని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఉన్న ప్రభుత్వాలు ఊదరగొట్టే మాటలతో అనేక ఆశలు పెట్టి కాలయాపన చేశారని, నేడు ఎన్నో కొత్త హామీలను అమలు చేస్తామంటూ ఎన్నికలలో ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అదే తీరును అవలంబిస్తున్నదన్నారు. ఈ ప్రభుత్వా లకు బుద్ధి చెప్పాలని, అది ఎర్రజెండా సీపీఐఎం పోరాటాలతోనే సాధ్యమవుతుందన్నారు. అంకిరెడ్డి పల్లి గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని గ్రామానికి సాగునీటి కాలువలు తవ్వాలని డిమాండ్ చేశారు. అంకిరెడ్డి పల్లి నుంచి దుద్దెడవరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, దుద్దెడలో అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలన్నారు. ప్రజల పక్షాన పోరాడేది సిపిఎం ఎర్రజెండాయేనని, ఈ ఎర్రజెండా పోరాటాలకు మద్దతు తెలుపుతూ ప్రజలు పోరాటాలకు సిద్ధమైన నాడే సమస్యలను పరిష్కరించుకోగలుగుతామన్నారు. అనంతరం అంకిరెడ్డి పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా తాటోజీ. రవీంద్ర చారిను, సోషల్ మీడియా ఇన్చార్జిగా సురేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్, మండల కమిటీ కార్యదర్శి అమ్ముల బాలనర్సయ్య, హమాలీ సంఘం నాయకులు జాలిగామ నర్సింగారావ్, కొమురయ్య, పోకల కనకయ్య, దూలం సత్తయ్య, జక్కుల. నర్సింలు, ఐలయ్య, బాలయ్య, నర్సింలు, గ్రామ పంచాయతీ వర్కర్స్ ఐలయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని చేబర్తి, వరదరాజ్ పూర్, గ్రామాలలో జగదేవపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో నిర్వాహకులు కోత విధిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. రైతులు దళారుల వద్ద అమ్ముకొని మోసపోవద్దన్నారు. నిర్వాహకులు 41 కేజీల కంటె ఒక్క గ్రాము ఎక్కువ తూకం వేసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రైతులకు సరి పడ గన్ని బ్యాగులు,వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. పంట తరుగు పేరిట, హమాలీ పేరిట డబ్బులు వసూలు చేసిన, కోత విధించిన కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు జెడ్పిటిసి రామచంద్రం, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, జగదేవపూర్ సహకార సంఘం మాజీ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచులు అశోక్, మాధవి రాజిరెడ్డి, ఉపసర్పంచ్ స్వామి, గ్రామ రైతు సమన్వయ సమితిమాజీ అధ్యక్షులు జాలని బాల నర్సయ్య, అత్మ కమిటి మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి,మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు,పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, రైతులు , తదితరులున్నారు.

విద్యార్థి దిశ చాలా కీలకం

- సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి చేరుకుంటారు
- సీఐ ఎల్.శ్రీను

నవతెలంగాణ-చేర్యాల



విద్యార్థి దిశ చాలా కీలకమని, సక్రమ మార్గంలో వెళ్లేవారు ఉన్నత స్థితికి చేరుకుంటారని చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.శ్రీను తెలిపారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో సోమవారం విద్యార్థినీ, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గూర్చి సర్కిల్ ఇన్స్పెక్టర్ అవగాహన కల్పించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకొని ఇష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని కోరారు. అవసరం ఉంటే తప్ప సోషల్ మీడియాను ఉపయోగించవద్దన్నారు. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దన్నారు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అంటూ జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య,హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్.పాల్గొన్నారు.

పత్తిని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించుకోవాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



పత్తిని పండించిన రైతులు కొనుగోలు కేంద్రంలోనే విక్రయించుకోవాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సూచించారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ఈశ్వర సాయి కాటన్ మిల్లులో సిసిఐ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర వచ్చేలా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పత్తి ఎక్కువ శాతం సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, మిరుదొడ్డి, చేర్యాల, దౌల్తాబాద్, రాయపోల్ తదితర మండలాల్లో పత్తిని సాగు చేస్తారన్నారు. గజ్వేల్ సిసిఐ కేంద్రాలకు జిల్లాలో పలుచోట్ల నుండి ఇక్కడికి వచ్చే రైతులు విక్రయించుకుంటున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు రైతులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పత్తిలో తేమ శాతం తక్కువగా ఉండేలా రైతులు చూసుకోవాలని ఆయన చెప్పారు. ఇప్పటికే సీసీఐ కేంద్రాల ప్రారంభం ఆలస్యంగా ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జకీర్, మార్కెట్ డైరెక్టర్లు యాదగిరి, వహీద్, రామా గౌడ్, కర్ణాకర్ రెడ్డి, నర్సాగౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మైనార్టీ సెల్ నాయకులు అజ్జర్, గాడి పల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ చేసిన తప్పులు కాంగ్రెస్‌కు అంటగట్టడం సిగ్గుచేటు

- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

నవతెలంగాణ-గజ్వేల్



10 ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన పాపాలన్నింటిని హరీశ్ రావు కాంగ్రెస్‌కు అంట గడుతున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ఆరోపించారు. కేసీఆర్ హయాంలో జరిగిన తప్పిదాలను అప్పట్లో ప్రశ్నించని ఆయన ప్రస్తుతం ఆ తప్పులన్నింటిని సీఎం రేవంత్ రెడ్డిపైవేయడం సిగ్గుచేటన్నారు. ముఖ్యంగా అప్పుల పాలై కొంతమంది సర్పంచ్లు ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ సర్పంచుల బిల్లులు కేసీఆర్ చెల్లించలేదని, ఈ విషయం తాజా మాజీ సర్పంచులకు తెలియంది కాదన్నారు. అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని కేసీఆర్ తన హయాంలోటీచర్ల పదవీకాలం పెంచగా, ప్రస్తుతం వారు ఒక్కొక్కరుగా పదవీ విరమణ చేస్తున్నట్లు చెప్పారు. కేసీఆర్ ఘనకార్యంతో రాష్ట్రం అప్పుల పాలు కాగా, ప్రస్తుతం ఆ అప్పులు తీర్చడానికే మళ్లీ అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. తమ తప్పిదాలు ఇతరులపై నెట్టకుండా ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. అవసరమున్న ప్రతిచోట ధాన్యం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు

- పెండింగ్ బకాయిలను చెల్లించాలంటున్న మాజీ సర్పంచులు

నవతెలంగాణ-నంగునూరు



రాష్ట్ర సర్పంచుల ఫోరం పిలుపుమేరకు సోమవారం సీఎం ఇంటి ముట్టడిని భగ్నం చేసేందుకు పోలీసులు ముందస్తు అరెస్టుల పర్వాన్ని కొనసాగించారు. సీఎం ఇంటి ముట్టడికి వెళ్లకుండా పలువురు మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషనులకు తరలించారు. కొందరు తాజా మాజీ సర్పంచ్‌లు హైదరాబాద్‌కు తరళివెళ్ళగా అక్కడి పోలీసులు అరెస్టు చేశారని పేర్కొన్నారు. మరికొంత మందిని తెల్లవారు జామునే అరెస్టు చేసి రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు మాజీ సర్పంచ్‌లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధిలో భాగంగా ఉన్న ఆస్తులు అమ్మి అప్పులు తెచ్చి గ్రామంలో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ఇప్పటికైనా పాత బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్‌లు బిక్షపతి నాయక్, పంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : మత్స్యకారులు జీవనోపాధి మెరుగుపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువులో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మత్స్యకారులకు ఉచితంగా అందించిన చేప పిల్లలను ఎల్లమ్మ చెరువులో కలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్స్యకా రుల అభివృద్ధి కోసం 1,50 వేల చేప పిల్లలను ప్రభుత్వ అందించిందన్నారు. చేప పిల్లలను మత్స్య కార్మికులు సక్రమంగా పెంచుకొని జీవనోపాధి కల్పించుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి, పున్న లావణ్య సది, బాలరంగం, సురేష్, పెండ్యా ల ఐలయ్య పొన్నాల మల్లయ్య , ప్రధాన కార్యద ర్శి శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

- కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వడ్ల కొనుగోలు కేంద్రాలు వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లార తిరుపతి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మను చౌదరికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 20 రోజులు గడిచినా వడ్లు ఎక్కడ తూకం వేయలేని పరిస్థితి ఏర్పడిందని, మార్కెట్లలో కనీస సదుపాయాలు లైట్లు, టెంటు, మంచినీళ్లు, బార్ దాన, రైస్ మిల్లులకు అలాట్మెంట్ జరగలేదన్నారు. వడ్లు తేమశాతం వచ్చి రైతులు మార్కెట్లో పడిగాపులు కాస్తున్నారన్నారు. కొంతమంది రైతులు విదిలేని పరిస్థితిలో మిల్లర్లకు తక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతుందన్నారు. ఎప్పుడు వర్షం వస్తదా అనే భయంతో రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ప్రభుత్వం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కత్తుల భాస్కర్ రెడ్డి, కత్తుల నర్సింహారెడ్డి, పొన్నబోయిన సిద్ధుషలు, లింగయ్య, పోచయ్య మల్లయ్య పాల్గొన్నారు.

కొనుగోళ్లేందుకు చేయట్లేదు..?

- ప్రభుత్వానికి బీజేపీ నాయకుల ప్రశ్న

నవతెలంగాణ-బెజ్జంకి



మండలంలోని అయా గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించడం సంతోషమని..ప్రారంభించి రోజులు గడుస్తున్నా కొనుగోళ్లేందుకు చేయట్లేదని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాల్లో త్వరిగతిన కొనుగోళ్లు చేపట్టి దొడ్డు వరిధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి బీజేపీ శ్రేణులు వినతిపత్రమందజేశారు. తాలు, తరుగు పేరుతో కొర్రీలు పెట్టకుండా పకడ్బందీగా కొనుగోళ్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్ని సౌకర్యాలు కల్పించాలని మండలాధ్యక్షుడు కొలిపాక రాజు ప్రభుత్వానికి సూచించారు.సంఘ రవి, గైని రాజు,తూముల రమేశ్ యాదవ్, వడ్లూరీ శ్రీనివాస్,గంప రవి కుమార్,బొప్పి అజయ్, సాన వేణుఎల్లయ్య, చిపిరిశెట్టి మహేందర్,బొనగం నరేశ్, గాండ్ల శ్రీను,దొమ్మాటి రాములు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడి కార్డ్ టై, బెల్టుల పంపిణీ

నవతెలంగాణ-మర్కుక్



విద్యార్థులు విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకొని విద్యలో రాణించాలని శివారు వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచిరెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని శివారు వెంకటాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో తుమ్మల సత్యనారాయణ సౌజన్యంతో పాఠశాలలో 80 మంది విద్యార్థులకు ఐడి కార్డ్, బెల్ట్,టైలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూచి రెడ్డి, ఉపాధ్యాయులు కొత్త నరేందర్ రెడ్డి , తుమ్మ కుమార్ మధు, సృజన, పద్మజ, మాజీ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు, కనకరాజు, నరేష్, గ్రామ యువత, తదితరులున్నారు.

6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే

నవతెలంగాణ-నంగునూరు



సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వేను ఈ నెల 6వ తేది నుంచి చేపట్టనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి సూచించారు. సోమవారం నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎన్యూమరేటర్, సూపర్‌వైజర్‌లకు ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పకడ్బందీగా సర్వే చేపట్టేందుకు సమన్వయంతో పనిచేయాలని కోరారు. బ్లాక్‌ల వారిగా ఎన్యూమరేటర్ కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, ఏపీఎంఎస్. మహిపాల్, ఏఎస్ఓ కె. సంతోశ్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేవులపల్లి రమేశ్‌కు జాతీయ సాహిత్య పురస్కారం

నవతెలంగాణ-నంగునూరు



సాహిత్య సేవలు అందించినందుకుగాను నంగునూరుకు చెందిన దేవులపల్లి రమేశ్‌కు ఎంజేపీ గురుకుల పాఠశాలలో తెలుగు అతిథి ఉపాధ్యాయుడికి సాహిత్య సేవ పురస్కారం లభించింది. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అరిగపూడి పూర్ణ చంద్రరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి లయన్ ఏ కృష్ణ కుమారి స్మారక జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో సాహిత్య పురస్కారం రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రచయిత్రి డా.రాధ కుసుమ, డా. జెల్ది విద్యాధర్, నాళేశ్వరం శంకరం, రామ కోటేశ్వరరావు, రవీంద్ర బాబు, ప్రముఖ టీవీ యాంకర్‌లు, పత్రిక ఎడిటర్‌లు, జర్నలిస్ట్ లు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-బెజ్జంకి



పెండింగ్ బిల్లులు చెల్లించాలని తలపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి తరలివెళ్లకుండా మండలం లో అయా గ్రామాల మాజీ సర్పంచులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. అప్పులు చేసి గ్రామాలాభివృద్ధికి పనులు చేపట్టి పూర్తి చేశామని. అభివృద్ధికి పాటుపడితే అప్పుల్లో కూరుకుపో యామని పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మాజీ సర్పంచులు కోరారు. మాజీ సర్పంచులు అన్నాడి సత్యనారాయణ రెడ్డి, టేకు తిరుపతి, పెంటమీదీ శ్రీనివాస్, రావుల మొండయ్య తదితరులను ముందస్తుగా అరెస్ట్ చేశారు.

ఘనంగా కార్తీకమాస అభిషేకాలు

నవతెలంగాణ-గజ్వేల్



శివునికి ఇష్టమైన మాసం కార్తీక మాసం. కార్తీకమాసం సోమవారం సందర్భంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మహాశివునికి రామకోటి రామరాజు దంపతులు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భజనలతో భగవంతుణ్ణి వేడుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామ కోటి రామరాజు మాట్లాడుతూ కార్తీక మాసానికి సమానమైన మాసం మరొకటి లేదన్నారు. శివాలయాల్లో, వైష్ణవ దేవాలయాల్లో సంధ్యా సమయాల్లో దీపం పెట్టి పూజిస్తే సకల శుభాలు కలుగుతాయన్నారు. రామకోటి సంస్థ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ప్రతి నిత్యం కార్తీక అభిషేకాలు జరుగుతాయన్నారు.

5
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 05 నవంబర్ 2024 | www.navatelangana.com

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-రాయపోల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాయపోల్ ప్రత్యేక అధికారి బాబు నాయక్, తహసీల్దార్ దివ్య అన్నారు. రాయపోల్ మండల కేంద్రం రైతు వేదికలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఉపాధ్యాయులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేలో పాల్గొనే ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి పొరపాట్లు చేయకుండా పూర్తి సమాచారంతో సర్వే నిర్వహించాలన్నారు. ఒక్కొక్క ఉపాధ్యాయునికి 150 కుటుంబాలు కేటాయించారని.. వారు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రతి కుటుంబం నుంచి ఏరియా పరిధి పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు.ఫారంలో ఉన్న 76 అంశాలను పూర్తిస్థాయిలో వాస్తవాలను సేకరించాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే నిర్వహించడానికి అధికారులు అందరూ సహకరించాలన్నారు. ఎంపీడీవో బాలయ్య, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి నరేష్, ఐకెపి ఎపిఎం ఆస కిషన్, ఆర్ఐ భాను ప్రకాష్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనురాధ, షబాన, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా అథ్లెటిక్స్ ఎంపికలు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలో జిల్లాకు ఎక్కువ పథకాలు సాధించి, జాతీయ పోటీలకు ఎంపిక కావాలని సిద్దిపేట జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి సౌందర్య అన్నారు. అండర్ 14, 17 బాల, బాలికల విభాగంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి సుమారుగా 650 మంది పాల్గొన్నారు. పరుగు పందెంలు, షాట్ ఫుట్, డిస్కస్ త్రో, జావలిన్ త్రో, లాంగ్ జంప్, హై జంప్ అంశాలలో పోటీలు నిర్వహించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు, అండర్ 14 బాల బాలికలకు ఈనెల 15 నుండి 18 వరకు, అండర్ 17 బాలబాలికలకు రంగారెడ్డి జిల్లాలో డిగ్రీ కాలేజ్ జరుగుతాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శిలు రామేశ్వర్ రెడ్డి, సుజాత ,బిక్షపతి , అశోక్ ఉప్పలయ్య వెంకటస్వామి సువర్ణ లత భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, లీలా ఆనంద్ నిషాక్ గౌడ్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర జెండా రాజ్యం రావడం ఖాయం

- భవిష్యత్తు కమ్యూనిస్టులదే..
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాలస్వామి, శశిధర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్ర జెండాకు పూర్వ వైభవం రావడం ఖాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్ లు అన్నారు. అక్బర్‌పేటభూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో సోమవారం జరిగిన సీపీఐ(ఎం) మండల 6వ శాఖ మహాసభలకు వారు హాజరయ్యారు. కాగా ఈ సమావేశానికి పార్టీ శాఖ కార్యదర్శి ఇదారి క్రాంతి, పారబాల పోశయ్య, సత్యనారాయణ అధ్యక్షవర్గంగా వ్యవహరించరు. ఈ సందర్భంగా రాళ్లబండి శశిధర్ మాట్లాడుతూ.. పెట్టుబడిదారి విధానం పతనం ఖాయమన్నారు. కేంద్రంలో,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనులు, పేదలు, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదన్నారు. అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇస్తామన్న హామీ ఎక్కడ పోయిందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని, మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని రైతు భరోసా ఇస్తామని, పెన్షన్ 4000 అని చెప్పి అధికారంలోకి వచ్చి.. దాదాపు ఏడాది పూర్తవుతున్నా ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదన్నారు. అలాగే రుణమాఫీ కూడా 40 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు జరగలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలన్నారు. గ్రామాల్లో, ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సీపీఐ(ఎం) పతాకాన్ని శశిధర్ ఆవిష్కరించారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, క్రాంతి, బాలపొచెయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ,పార స్వామి,పార నాగరాజు,నాంపల్లి శ్రీనివాస్, షఫీ, షాదుల్,అమృత,పార రాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-బెజ్జంకి

పట్టభద్రులందరూ బాధ్యతతో ఓటు నమోదు చేసుకోవాలని బీజేవైఎం మండలాధ్యక్షుడు తూముల రమేశ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేల 2021 వరకు ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రులు శాసన మండలి ఎన్నికల్లో విధిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.ఓటు నమోదు సందేహాలకు 9652140602, 8374161001,9440022143 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి కుమార్,సాన వేణు,మహేష్ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల పట్టివేత..

రూ.3690 నగదు,6 ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం దాడి చేశారు. గుంటూరుపల్లికి చెందిన ఆరుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుని రూ.3690 నగదు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైనచర్యలకు వేనుకాడబోమని ఎస్ఐ క్రిష్ణారెడ్డి హెచ్చరించారు. పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

మతిస్థిమితం కోల్పోయి.. ఇంటిని వదిలి

గుర్తించిన మహిళ పోలీస్ సౌజన్య
కుటుంబ సభ్యులకు అప్పగింత



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని వీరాపూర్ గ్రామానికి చెందిన జంగం అజయ్ మతిస్థిమితం కోల్పోయి గత కొద్దిరోజుల క్రితం ఇంటిని వదిలి వెళ్లాడు. మండల కేంద్రంలో సోమవారం అనుమానాస్పదంగా కనపించడంతో మహిళ పోలీస్ సౌజన్య గమనించి వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. పోలీస్ స్టేషన్ అవరణంలో హెడ్‌కానిస్టేబుల్ కనకయ్య, కానిస్టేబుల్ అరుణ్ సమక్షంలో అజయ్‌ను మహిళ పోలీస్ సౌజన్య కుటుంబ సభ్యులకు చేర్చారు. అజయ్ కుటుంబ సభ్యులు మహిళ పోలీస్ సౌజన్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలను పరిశీలించిన జిల్లా విద్యాధికారి



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లో జరుగుతున్న సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్అండర్-19 బాలికల క్రీడా పోటీలను సిద్దిపేట జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి సందర్శించారు. సోమవారం ఎడ్యుకేషన్ హబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం క్రీడల పట్ల ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుందని, స్పోర్ట్స్ యూనివర్సిటీ ని స్థాపించే దిశగా అడుగులు వేస్తుందని, క్రీడల్లోరాణిస్తున్న యువతను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పిల్లల మానసిక,శారీరక వికాసానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయని పలు సూచనలు చేశారు. క్రీడలను నిర్వహిస్తున్న, సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జరుగుతున్న బాలికల వాలీబాల్ గేమ్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ శ్రీనివాస్ గౌడ్ , బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి జ్యోతిర్మయి, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ సమ్మయ్య , బాలికల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రవి, సీనియర్ లెక్చరర్ ప్రకాష్, వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామ శివారులోని డ్యాం వద్ద బైకు అదుపుతప్పి వ్యక్తికి గాయాలైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామవరం గ్రామానికి చెందిన ఎడమల్ల సదానందం(40) అనే వ్యక్తి రోడ్డుపై వెళ్తుండగా, అడ్డంగా వడ్ల కుప్పలు పోయడం వల్ల బైక్ అదుపు తప్పి ప్రమాదం జరిగిందని తెలియజేశారు. వెంటనే వడ్ల కుప్పలు తొలగించకుంటే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు తెలియజేశారు. పోలీసులు స్పందించి వడ్ల కుప్పలను క్లియర్ చేయాలని కోరారు.

ఛార్జీల పెంపుపై సంబరాలు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల్లోని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంచడం పట్ల హుస్నాబాద్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సోమవారం కేక్‌కట్ చేసి సంబురాలు జరిపారు. సీఎం రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గురుకుల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బంక చందు, కౌన్సిలర్స్ వల్లపు రాజు, భూక్య సరోజన, మాజీ ఎంపిటిసి ఎం డి హసన్, బిక్య నాయక్ బీసీ నాయకులు అనిల్ గౌడ్, కుమార్ స్వామి, బాలయ్య కైలు నాయక్ తదితరులు పాల్గొన్నారు .

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని హైదరాబాద్‌లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా మాజీ సర్పంచ్‌లను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి హైదరాబాద్ బయలుదేరిన మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం సరికాదని హుస్నాబాద్ మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తోడేటి రమేష్ అన్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచులు గంగం మదన్మోహన్ రెడ్డి, బత్తుల మల్లయ్య, బత్తుల సునీత శ్రీనివాస్, పోలవేణి సంపత్, దుంద్ర జనార్ధన్, గీకురు వెంకటేశం తదితరులు ఉన్నారు.

చేర్యాల రెవెన్యూ డివిజన్‌ను సాధించి తీరుతాం

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా సాధించి తీరుతామని జేఏసీ చైర్మెన్ రామగల్ల పరమేశ్వర్ తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలో సోమవారం జేఏసీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు యొక్క ఆవశ్యకతను సభ్యులందరికి పరమేశ్వర్ వివరించారు. ప్రభుత్వ పెద్దలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ లతో అధికార పార్టీ అధ్యక్షులు కే. మహేష్ కుమార్ గౌడ్‌ల దృష్టికి తీసుకెళ్లి చేర్యాల ప్రాంత భౌగోళిక, రాజకీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రెవిన్యూ డివిజన్‌ను ప్రకటించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ పవన్‌కుమార్ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్‌ల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ల్యాబ్ టెక్నీషియన్‌లు ప్రతిరోజు పీహెచ్సీలోకి వచ్చే రోగులకు డాక్టర్‌ల సూచనల మేరకు అన్ని రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎప్పటికప్పుడు టీహబుకు పంపాలని, టీ హబ్‌తో అనుసంధానమై ఉండి పరీక్ష ఫలితాలను ప్రజలకు చేరవేసేలా బాధ్యతలు నిర్వహించాలని కోరారు. రోగుల స్వస్థతకు, ఆరోగ్యాన్నిచ్చే ప్రయత్నంలో ప్రతి ఒక్క ల్యాబ్ టెక్నీషియన్ బాధ్యతాయుతమైన విధిని నిర్వహించి, పీహెచ్సీకి మరియు జిల్లాకు మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే (నవంబర్ 10న జరిగే) రెగ్యులర్ ఉద్యోగ నియామక పరీక్షల్లో ఎగ్జామ్ బాగా రాసి, శత శాతం రెగ్యులర్ కావాలని ఆకాంక్షించారు. సమయ పాలన పాటిస్తూ, విధులు నిర్వహించాలని లేనిచో క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. పీఓఎన్‌వి బిడిసి మరియు ల్యాబ్ టెక్నీషియన్‌ల తరపున శాలువాతో జిల్లా వైద్య అధికారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కీటక వ్యాధుల నియంత్రణ కీటక వ్యాధుల జనిత నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీకాంత్, ఫైలేరియా హెచ్ఈఓ కాల్వ చక్రధర్, మూడు డివిజన్ ల సబ్ యూనిట్ అధికార్లు కొండయ్య, ల్యాబ్ టెక్నీషియన్‌లు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చేర్యాల

ప్రభుత్వం ద్వారా కొనుగోళ్ళు జరిపే (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని.. సంపూర్ణ మద్దతు ధరను పొందాలని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ ఉప సంయుక్త సంచాలకులు ప్రసాద్ రావు సూచించారు. మండల కేంద్రంలోని వాసవి కాటన్ ఇండస్ట్రీస్‌లో సోమవారం సీసీఐ పత్తి కొనుగోలును చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్ల నాగుల శ్వేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు మాట్లాడుతూ.. 8 నుంచి 12 శాతం తేమ ఉన్న పత్తికి క్వింటాల్‌కు రూ. 7521 నుండి 7220 వరకు మద్దతు ధర ఉంటుందన్నారు. రైతులు తమ ఆధార్, బ్యాంక్ అకౌంట్, ఆధార్ తో అనుసంధానం ఉన్న మొబైల్ నెంబర్‌ను పత్తి విక్రయ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. సీసీఐ అధికారి అమిత్ మాట్లాడుతూ.. పత్తి తేమ శాతం 12 శాతం మించకుండా తీసుకురావాలన్నారు.తేమశాతం 12 శాతం దాటితే పత్తిని కేంద్రాల్లో కొనుగోలు చేయబడదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూప, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు, కార్యదర్శి పరమేశ్వర్,మార్కెట్, సీసీఐ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పత్తిలో తేమశాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు
సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-తొగుట

పత్తిలో తేమశాతం అధికంగా ఉందని రైతులను ఇబ్బందులకు గురి చెయొద్దని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అధికారులకు సూచించారు. మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామ సమీపంలో ఉన్న వెంకటేశ్వర పత్తి మిల్లు వద్ద సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సంధ్భంగా మాట్లాడుతూ.. ఆరుగాలం కష్ట పడ్డ రైతులు పత్తిని అరబెట్టుకొని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. అధికారులు తేమశాతం అధికంగా ఉందని చెప్పగానే రైతులు ఇబ్బందులు పడి తక్కువ ధరకు పత్తిని అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనూ పత్తిని విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డిప్యూటీ డైరెక్టర్ ప్రసాద్ రావు, మార్కెట్ కార్యదర్శిలు స్వామి, పరమేశ్వర్, సిపిఓ (సిసిఐ) సాయిచంద్, మాజీ సర్పంచ్ చిక్కుడు చంద్రం, బొడ్డు నర్సింలు, ఉపసర్పంచ్లు ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకులు విభిషన్ రెడ్డి,వివిధ గ్రామా ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-సిద్దిపట కలెక్టరేట్

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 46 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగ రాజమ్మ, డీఆర్డిఓ జయదేవ్ ఆర్యా మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారాన్ని చెల్లించండి..

నకిలీ విత్తనాల వల్ల పంట నష్టపోయిన తనకు నష్టపరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టాలని హుస్నాబాద్ మండలంలోని ఆరెపల్లి గ్రామానికి చెందిన రైతు జీల బుచ్చయ్య ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. హుస్నాబాద్‌లోని అక్కన్నపేటపేట రోడ్డులో గల సాయి బాలాజీ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ మరియు సీడ్స్‌లో వరి విత్తనాలు కొనుగోలు చేశానని.. అయితే క్రాప్ మంచిగానే వచ్చినప్పటికీ గొలుసు పెట్టలేదని బాధిత రైతు వాపోయాడు. ఈ విషయమై వెంటనే అగ్రికల్చర్ అధికారిని కలవగా ఫీల్డ్ మీదికి వచ్చి కల్తీ విత్తనాలని గుర్తించారన్నారు. తనకు రూ.1,20,000 పంటనష్టం వచ్చిందని.. డీలర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకుని నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



నవతెలంగాణ-రాయపోల్

మహిళలు ఆర్థికశక్తిగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం శిక్షణ ఇచ్చి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని సిద్దిపేట జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు మేనేజర్ నాన్ ఫామ్ వాసుదేవ్ అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో ఫుడ్ సేఫ్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దౌల్తాబాద్, రాయపోల్ మండల మహిళ సమాఖ్య లబ్ధిదారులకు సోమవారం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆత్మనిర్ భారత్ అభియాన్‌లో భాగంగా కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఆల్ ఇండియా సెంట్రల్ ప్రయోజిత ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం ద్వారా లబ్ధి పొందిన దౌల్తాబాద్, రాయపోల్ రెండు మండలాల లబ్ధిదారులకు ఫుడ్ ప్రాసెసింగ్ గురించి మరియు ఉండవలసిన ధ్రువ పత్రాలు మొదలగు వాటి గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఆర్థిక వనరులను సృష్టించుకుని గొప్ప ఆర్థిక శక్తులుగా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, తయారుచేసిన ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ వంటి మొదలగు అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండ్రోజుల శిక్షణ కార్యక్రమాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోర్కాస్ట్ సెన్సిటివిటీ అండ్ అబ్జర్వేషన్ ఇంపాక్ట్ మేనేజర్ రఘువర్మ, ఐకెపి ఏపీఎం యాదగిరి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్, మహిళా సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పశువుల్లో గాలికుంటు వ్యాధి వ్యాప్తి చెందుతుందని రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్, ముఖ్య పర్యవేక్షణ అధికారి డాక్టర్ శ్రీ లక్ష్మి అన్నారు. గజ్వేల్ మండలం కొడకండ్లలో గాలికుంటు వ్యాధి నివారణ టీకా సోమవారం వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం అవగాహన కల్పిస్తూ ఉచితంగా నివారణ టీకా కార్యక్రమం చేపట్టినట్టు స్పష్టం చేశారు. నెల రోజులపాటు ఈ కార్యక్రమం జరగుతుందన్నారు. గాలికుంటు వ్యాధి ఆఫ్తస్ అనే వైరస్‌తో వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ వ్యాధి ఒక పశువు నుండి మరొక పశువుకు గాలి ద్వారా వ్యాపిస్తుందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులకు నోటిలో, గిట్టల మధ్య పుండ్లు కావడంతో పశువు బలహీనపడి మేత మేయకపోవడం జరుగుతుందన్నారు. పాల దిగుబడి, ప్రత్యుత్పత్తి తగ్గడం, గర్భస్రావం కావడం, ఎద్దులలో పనిచేసే సామర్థ్యం తగ్గడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యాధికి పూర్తి చికిత్స లేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి 6 నెలలకు ఒకసారి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు క్రమం తప్పకుండా పశువులకు వేయించాలని వివరించారు. కాగా కొడకండ్లలో 159 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేసినట్లు గజ్వేల్ పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. ఈ గాలికుంటు టీకా కార్యక్రమంలో సింగాటం పశువైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మీ, సిద్దిపేట జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కొండల్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ బాబు, విఎల్ఓ సంజీవ్, కిరణ్, శంకర్, గోపాలమిత్ర క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

పేద బడుగు బలహీన వర్గాల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని సంక్షేమ పథకాలు సంపూర్ణంగా అమలు చేస్తున్నారని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి అన్నారు. సోమవారం అహ్మదీపూర్ గ్రామంలో రైతు బీమా ప్రొసీడింగ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందన్నారు. అందుకు నిదర్శనం రాష్ట్రంలో అమలవుతున్న ఆరు గ్యారంటీలే అన్నారు. అందులో భాగంగా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతు బీమా రూ. 5 లక్షల ప్రొసీడింగ్ లను బాధిత కుటుంబాలను అందజేశామన్నారు. ఇటీవల బోగారి సునీత అనే రైతు చనిపోవడంతో ఆమె భర్త తనీష్ కుమార్ కు ప్రొసీడింగ్ అందజేశామన్నారు. అదే గ్రామానికి చెందిన బోయిని అనిత చనిపోయినందుకు భర్త బోయిని కనకయ్యకు రైతుబీమా ప్రొసీడింగ్ అందించమన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏఎంసి డైరెక్టర్ రామా గౌడ్, కర్ణాకర్ రెడ్డి, నర్సాగౌడ్, కాంగ్రెస్ నాయకులు సుఖేందర్ రెడ్డి, అంజాగౌడ్, బాలరాజ్ గౌడ్, రామచంద్ర రెడ్డి, మంద నర్సింలు పాల్గొన్నారు.

ఎఫ్‌సిఐతో రైతులకు ఇబ్బందులు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంస్థ ఎఫ్‌సిఐతో ధాన్యం కొనుగోళ్లలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు. హుస్నాబాద్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నెల రోజుల్లో 50 శాతం కోతలు పూర్తయినట్టు తెలిపారు. గతంలో వరిధాన్యం కొనుగోలుకు 17శాతం ఉన్న తేమశాత నిబంధనలను 14 శాతానికి తగ్గిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎఫ్‌సిఐ నిబంధన పెట్టడంతో తేమశాతం రాక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. దాంతో రైతులు బయట అమ్ముకునే పరిస్థితి కనబడుతుందన్నారు. మిల్లులలో పచ్చి వడ్లకు సంబంధించి తేమ శాతం నిబంధన లేకపోవడం వల్ల మద్దతు ధర లేకపోయినా క్వింటాలుకు ఐదు కిలోలు కట్ చేసినా.. ఎక్కువ శాతం రైతులు అమ్ముకునేందుకు మొగ్గుచూపుతున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎఫ్‌సిఐతో మాట్లాడి తేమశాతం 18,19 ఉన్న వడ్లుకొనుగోలు చేసే విధంగా రైతుల పక్షాన మాట్లాడాలని రైతు సంఘాల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నమిలికొండ ఐలయ్య, గంగుల సమ్మరాజు, కాయుత బాల్ రెడ్డి, దొంతరబోయిన వెంకటస్వామి, ఓదాయ్య తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ వివరాలు పక్కాగా నమోదు చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక : రేపటి(బుధవారం) నుంచి నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పొరపాట్లకు తావివ్వకుండా పక్కాగా నిర్వహించాలని.. ఎన్యుమరేటర్లు పూర్తి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని మండల తహసీల్దార్ ఈ.సంజీవ్ కుమార్ అన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల వివరాలను క్షుణ్ణంగా సేకరించడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశని స్పష్టం చేశారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ఐఓసీ భవనంలో కుటుంబ సర్వే నిర్వహించే ఎన్యుమరేటర్లకు ప్రధాన ఉపాధ్యాయుడు ఎండీ.సాదత్ అలీతో సోమవారం శిక్షణ కల్పించారు.పలు అంశాల పై ఎన్యుమరేటర్లు అడిగిన ప్రశ్నలు,సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ఈ సర్వేలో మొదటి మూడ్రోజులైన 6 ,7 ,8 తేదీలే కీలకమన్నారు. మున్సిపల్ పరిధిలో-55 మంది, మండల వ్యాప్తంగా -79 మంది ఎన్యూమరేటర్లను నియమించడం జరిగిందన్నారు.ఇచ్చిన లిస్ట్ ప్రకారం సర్వే చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్,ఎంఈఓ జోగు ప్రభుదాస్,ఎంపీఓ నరేందర్ రెడ్డి,ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లయ్య సూపర్వైజర్లు చంద్రకళ, ఆర్ఐలు నరసింహారెడ్డి, నరేందర్, పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

ఎదురెదురు వాహనాలు ఢీ

ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అతి వేగంగా, అజాగ్రత్తతో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనగా ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్లో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆకారం గ్రామానికి చెందిన కోతి చంద్రం (30) హబ్షీపూర్ నుంచి తన ద్విచక్ర వాహనం (ప్యాషన్ ప్రో)పై సిద్దిపేట వైపు వెళ్తున్నాడు. అలాగే రామాయంపేట నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న ఆల్టో కారు తిమ్మాపూర్ శివారులో ఒకదానికి ఒకటి బలంగా ఢీకొన్నాయి. ఈఘటనలో ఆకారం చంద్రం తలకు తీవ్ర గాయాలు కాగా చుట్టూ ప్రక్కల ఉన్న రైతులు, వాహనదారులు అంబులెన్స్‌కి సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది ఎల్లప్ప, ప్రభాకర్ ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్టు 108 సిబ్బంది తెలిపారు. అతివేగం, అజాగ్రత్త కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.